# కరీంనగర్ వార్త



కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

మంగళవారం10, అక్టోబర్ 2023 | 16 పేజీలు


## ప్రజావాణి కార్యక్రమానికి 303 ఫిర్యాదులు




జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి

16లో..

# సైరన్ మోత మోగింది..
# సందడి మొదలైంది..

వివరాలు 2లో..



**కార్యకర్తల వెతుకులాటలో నేతలు..**

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** ఆరు మాసాలుగా ఎదురుచూస్తున్న సాధారణ అసెంబ్లీ ఎన్నికల సైరన్ మోత మ్రోగింది. తెలంగాణ పట్టణాలు, పల్లెల్లో ఒక్కపెట్టున సందడి మొదలైంది. ఎక్కడ చూసిన ఓట్లు వచ్చాయంటా.. 53 రోజుల సమయమే ఉందంట.. ఆ నోట.. ఈ నోట.. ఓట్ల సందడి ముచ్చట్లు మారుమ్రోగుతున్నాయి. భారత ఎన్నికల కమీషన్ ఉన్నతాధికారులు సోమవారం మధ్యాహ్నం 12.15 నిమిషాలకు 5రాష్ట్రాల ఎన్నికల తేదిలను వెల్లడించారు. మిగతా నాలుగు రాష్ట్రాల కన్న తెలంగాణలో ఎన్నికలు జరిగే సమయం ఎక్కువగా ఉంది.

నవంబర్ 3న నోటిఫికేషన్, నవంబర్ 10లోపు నామినేషన్ల సమర్పణ, నవంబర్ 13న నామినేషన్ల పరిశీలన, నవంబర్ 15న నామినేషన్ ఉపసంహరణ, నవంబర్ 30 గురువారం పోలింగ్ జరుగుతుంది. డిసెంబర్ 3 ఆదివారం నాడు ఓట్ల లెక్కింపు, అదే రోజు ఫలితాల వెల్లడి కానున్నాయి. నామినేషన్ల చివరి రోజు తెల్లవారు నుండి తెలంగాణ 33జిల్లాల పరిధిలో ఎన్నికల ప్రచార హోరు నింగి, ఆకాశాన్ని అంటుతూ డిజె, సౌండ్ సిస్టాలతో కుల సంఘాల మీటింగ్లు, గ్రామాల వారిగా మీటింగ్లు, మండలాల వారిగా మీటింగ్లు, పెద్ద పెద్ద ప్లెక్సీలు, బ్యానర్లు, పోస్టర్లు, స్టిక్కర్లతో ఇళ్ల ఇళ్లను కలియతిరగడానికి ప్రధాన రాజకీయ పార్టీలైన బిఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్, బిఎస్పి, వామపక్షాలు, ఫార్వర్డ్ బ్లాక్‌తో పాటు పలు రాజకీయ పార్టీల నేతలు ప్రచారాలకు సమయాత్తం అవుతున్నారు.

## ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో
# జరిగేలా చూడాలి



8లో..

**రామగుండం పోలీస్ కమీషనర్ రెమా రాజేశ్వరీ**

గోదావరిఖని, ప్రభాతవార్త.

రానున్న అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా చూడాలి రామగుండం పోలీస్‌కమీషనర్ రెమా రాజేశ్వరీ సూచించారు. రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధి పెద్దపల్లి జోన్ డిసిపి వైభవ్ గైక్వాడ్, మంచిర్యాల డిసిపి సుధీర్ కేకన్, పోలీసు అధికారులతో సిపి రెమా రాజేశ్వరీ సోమవారం నేర సమీక్ష సమావేశాన్ని పోలీస్ కమీషనర్ కార్యాలయం నిర్వహించారు. రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో గత రెండు నెలలో పంక్షనల్ వర్టికల్స్‌లోప్రతిభ కనబరిచిన 02 ఇన్‌స్పెక్టర్స్, 15 ఎస్ఐలు, 10 ఎఎస్ఐలు, 27 హెడ్ కానిస్టేబుల్స్, 76 కానిస్టేబుల్స్‌కు రికార్డు మేళా నిర్వహించి, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సమావేశంలో యుఐ కేసులు, గ్రేవ్ యుఐ లాంగ్ పెండింగ్ కేసుల పరిష్కారంపై, ఎస్సీ, ఎస్టీ యుఐ కేసులు, విమెన్ ఎగైనెస్ట్ కేసులు, పొక్సో కేసుల పరిష్కారం, కన్వెన్షన్‌పై సమీక్షించారు. ఎన్‌డిపిఎస్ యాక్ట్ కేసులు, ఎన్‌హెచ్ఆర్సి, ఎస్‌హెచ్ఆర్సి, మహిళా కమీషన్‌కు సంబంధించిన అప్పీల్ ఫిటిషన్ పెండింగ్‌పై సమీక్షించారు.

## రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు
## గాయత్రి జూనియర్ కళాశాల విద్యార్థులు



16లో...

**పెద్దపల్లి, ప్రభాతవార్త :** గత వారం జగిత్యాల జిల్లా కొడిమ్యాల్‌లో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జిఎఫ్) ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి జూనియర్ కళాశాల విద్యార్థులు కె.జయంత్, టి.ఋుషి ప్రీతమ్‌లు ఖోఖో విభాగంలో చక్కని ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి

## కేసీఆర్ పాలనలోనే
## పల్లెలు అభివృద్ధి

అశీర్వదించండి మరింత అభివృద్ధి చేస్తా

ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్



8లో...

## లక్ష్యంతో చదివితే
## విజయం సొంతం అవుతుంది



16లో...

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** లక్ష్యంతో చదివితే విజయం సొంతం అవుతుందని వరంగల్ కాకతీయ యూనివర్శిటీ సహా ఆచార్య డాక్టర్ ఫణీంద్ర కుమార్ అన్నారు. ట్రినిటి ఇంజనీరింగ్ కళాశాల పెద్దపల్లి సెమినార్ హాల్‌లో ఎంబిఎ మొదటి సంవత్సరం విద్యార్థులకు ఓరియంటేషన్ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆయన హాజరయ్యారు.

# సైరన్ మోత మోగింది.. సందడి మొదలైంది..

హుజురాబాద్ నియోజకవర్గంలో బిఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్ పార్టీల ప్రచార హోరు అంబరాన్నంటిచడానికి వారి వారి ప్రయత్నాల్లో మునిగి తేలుతున్నారు. బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి ఇప్పటికే నియోజకవర్గంలోని ఐదు మండలాల పరిధిలో ఉన్న 108 గ్రామాలను, 26 అమ్లేట్లలను చుట్టేసారు. ప్రచార రాతలు, హోర్డింగ్‌లు, వాల్ పోస్టర్లు పూర్తి అయిపోయాయి. ఇప్పుడు ఇక వాల్ రైటింగ్ చేయాలన్న, హోర్డింగ్ ఏర్పాటు చేయాలన్న ఇంటి యజమానుల అనుమతులు, సంబంధిత అధికారుల అనుమతులతో చేసే ప్రచారం ప్రతిది ఎన్నికల ఖర్చులో చూపబడుతుంది. ముందస్తుగా బిఆర్ఎస్ ప్రచారంలో మొదటి వరుసలో నిలిచిపోయింది.

**కార్యకర్తలు కరివేపాకులు కాదు...**

ఏ రాజకీయ పార్టీకైన ఆ పార్టీ కార్యకర్తలే.. వారికి ప్రాణవాయువు లాంటి వారు. అలాంటిది రాజకీయాలలో ఎక్కువ శాతం నేతలు పార్టీ కార్యకర్తలను, జెండాలు మోసేవారిని, వాల్ పోస్టర్ అతికించేవారిని, గోడ రాతలు రాసేవారిని, ర్యాలీలకు మీటింగ్‌లకు జనాలను తరలించేవారిని, జై కొట్టే వారిని రాజకీయ పార్టీల నేతలు కరివేపాకులా వాడుకుని పక్కకు పడేస్తారన్నది జగమెరిగిన సత్యం. సోమవారం మధ్యాహ్నం ఎన్నికల నోటిఫికేషన్ వెలువడడంతో నియోజకవర్గంలోని మండలాల వారిగా, గ్రామాల వారిగా, ఆయా పార్టీల రాజకీయ నాయకులు, చురుకైన కార్యకర్తల కోసం వేటాడడం మొదలుపెట్టారు. ఈ 53రోజుల సమయంలో రాజకీయ పార్టీల నేతలకు కార్యకర్తలను కనుపాపల్లాగా కాపాడుకుని వారికి సముచిత స్థానం కల్పించినప్పుడే మనసాక్షిగా ప్రతి కార్యకర్త పనిచేస్తాడు. ఆయా రాజకీయ పార్టీల నాయకులకు లోలోపల ఒప్పందాలు ఉంటాయో.. ఏమో కానీ, పార్టీలకు పనిచేసే కార్యకర్తలకు మాత్రం గీత గీసుకుని నువ్వా... నేనా.. అనే విధంగా జిద్దుకుపోయి గిరిగీసి కొట్లాడుతారు. ఈ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడడంతోనే ఆయా రాజకీయ పార్టీల నేతలు చురుకైన యువతి, యువకుల కోసం నేతలు గ్రామాలలో ఆరా తీస్తున్నారు. కార్యకర్తలనే, దైవంగా భావించి ఆపదలు, సంపదలు కలిగినప్పుడు వారిని ఆదుకునే నాయకులు నిబ్బరంగా వ్యవహరిస్తున్నారు. రాజకీయాలలో పార్టీలకు జెండాలు మోసే కార్యకర్తలే ఆత్మ బంధువులని నేతలు గుర్తుపెటు ్టకోవాలి. డబ్బులు దొరుకుతాయెమో కానీ, పార్టీ కోసం ప్రాణాలిచ్చే కార్యకర్తలు దొరకడం రాజకీయ పార్టీల నేతలు అదృష్టంగా భావించాలి. గ్రామాలలో ఎన్నికల కూతతో కార్యకర్తల వేట మొదలైంది.

## ప్రభుత్వం మొద్దునిద్ర వీడాలి

**ఏడాదిన్నర కావస్తున్న కెసిఆర్ మాటకు అతీగతి లేదు**

**ప్రభుత్వ తీరుపై ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మండిపాటు**

**మధ్యాహ్న భోజన కార్మికుల సమ్మెకు జీవన్‌రెడ్డి సంఘీభావం**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**

ప్రభుత్వం మొద్దునిద్ర వీడాలని మాజీ మంత్రి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి కెసిఆర్ తీరుపై మండిపడ్డారు.ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వండి పెట్టె కార్మికులకు వేతనం పెంచుతున్నట్లు అసెంబ్లీ సాక్షిగా సిఎం కెసిఆర్ ఇచ్చిన మాట ఏడాదిన్నర కావస్తున్న అమలుకు నోచుకోకపోవడం శోచనీయమని ముఖ్యమంత్రిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.జగిత్యాల జిల్లా కలెక్టరేట్ వద్ద గత 14 రోజులుగా తమ డిమాండ్ల సాధన కోసం సమ్మె చేస్తున్న మధ్యాహ్న భోజన వంట కార్మికుల శిబిరాన్ని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి సందర్శించి వారికి సంఘీభావం తెలిపారు.కార్మికులనుద్దేశించి జీవన్‌రెడ్డి మాట్లాడుతూ నెలకు వెయ్యి రూపాయల చాలి చాలనీ వేతనాలతో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులకు పెంచి ఇస్తానన్న రూ.3 వేలు 18 నెలలు గడిచినా ఇవ్వకపోగా 6 నెలలుగా కూరగాయాలు,కోడిగుడ్ల బిల్లులు చెల్లించకపోవడం దారుణమన్నారు.ముఖ్యమంత్రి నోట ఒక్క మాటిస్తే తక్షణమే జీవో రావడంతో పాటు ఆ పని తిరిగి తీరాల్సిందేనని స్వర్గీయ ముఖ్యమంత్రి చెన్నారెడ్డి చెప్పేవారని ఎమ్మెల్సీ గుర్తు చేశారు.సిఎం కెసిఆర్ ప్రకటనలకే పరిమితం కాకుండా ఆచరణలో చేసి చూపెట్టాలని డిమాండ్ చేశారు.వ్యవసాయ పనులకు మహిళలు కూలికి వెళితే రోజుకు 500 రూపాయల కూలి దొరుకుతున్న పరిస్థితుల్లో విద్యార్థులకు వండిపెట్టే కార్మికులకు నెలకు వెయ్యి వేతనం ఇవ్వడం సమంజసం



కాదన్నారు.పాఠశాలలో సహాయకురాలిని నియమించి వారికీ 5 వేల వేతనం ఇవ్వడంతో పాటు కోడిగుడ్డుకు 5 రూపాయలు చెల్లించాలని జీవన్‌రెడ్డి డిమాండ్ చేశారు. మేము 15 రోజులుగా సమ్మె చేస్తున్న మమ్మల్ని బిఆర్ఎస్ ప్రభుత్వ పెద్దలు,ఎమ్మెల్యే,మంత్రులు ఎవరు పట్టించుకోవడం లేదని,ఓట్ల కోసం వస్తే మీ సంగతి చూస్తామని పలువురు కార్మికులు హెచ్చరించారు.బంగారు తెలంగాణ అంటే అందరిని రోడ్ల మీద పడేయడమేనా అని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు.పాఠశాల స్వీపర్లను కలిసి వారి సమస్యలను జీవన్‌రెడ్డి అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు బండ శంకర్,చందా రాదాకిషన్,స్వీపర్లు వెంకటరాజం, లక్ష్మి ,భీమక్క, చుక్కయ్య, శ్రీనివాస్, రాజేశం, నర్సయ్య, గంగారాం, శంకరయ్య, ప్రభాకర్, తదితరులున్నారు.కలెక్టరేట్ వద్ద ఎఐటియుసి ఆధ్వర్యంలో ఆందోళన చేస్తున్న కార్మికులు జీవన్‌రెడ్డికి వినతిపత్రం ఇచ్చారు.అనంతరం సుతారి రాములు,ముఖ్రంల నాయకత్వంలో కార్మికులు డిఈవోకు వినతిపత్రం అందజేశారు.

## ప్రతి వార్డులో అన్ని విధాల అభివృద్ధి

**చివరి వార్డులో పనులు త్వరగా పూర్తి చేయాలి**

**పట్టణ అభివృద్ధి ప్రథమ లక్ష్యం**

**మున్సిపల్ చైర్‌పర్సన్ గోలి శ్రీనివాస్**





**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**

పట్టణంలో ప్రతి వార్డులో అన్ని విధాల అభివృద్ధి చేస్తున్నామని మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్ అన్నారు.సోమవారం రోజున జగిత్యాల పురపాలక సంఘం కార్యాలయంలో పురపాలక సంఘ అధ్యక్షులు గోలి శ్రీనివాస్ అధ్యక్షతన అక్టోబర్-2023 మాసం కౌన్సిల్ సర్వసభ్య సాధారణ సమావేశం నిర్వహించారు.ఇట్టి సమావేశంలో చైర్‌పర్సన్ మాట్లాడుతూ జగిత్యాల పట్టణంలో గతంలో కంటే చాలా అభివృద్ధి పనులు చేసుకున్నామని తెలుపుతూ,పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనీలోని మున్సిపల్ పార్క్ యందు జ్యోతి రావు పూలే విగ్రహం ఏర్పాటు,పిల్లలు ఆడుకొనుటకు ఆట పరికరాల ఏర్పాటు,సెంట్రల్ లైటింగ్ పోల్ వేయుటకు పట్టణ ప్రగతి నిధులు రూ.20 లక్షలు కేటాయించడం జరిగింది.ఈ సమావేశంలో 16 అజెండా అంశములు ప్రవేశపెట్టగా కౌన్సిల్ ఆమోదం తెలిపింది.పలువురు గౌరవ సభ్యులు పలు సమస్యలను అధ్యక్షుల వారి దృష్టికి తీసుకురాగా అట్టి సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఇట్టి సమావేశంలో గౌరవ కౌన్సిల్‌సభ్యులు,కో ఆప్షన్ సభ్యులు,మున్సిపల్ కమీషనర్ పి.అనిల్‌బాబు,డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జె.రాజేశ్వర్,టిపిఎస్ తేజస్విని,మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీయర్ అనిల్,సానిటరీ ఇన్స్పెక్టర్ జి.మహేశ్వర్‌రెడ్డి,జెఎఒకె గణేష్,మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## ప్రమాద రహిత ఉత్పత్తికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**మానవ తప్పిదాలతో ప్రమాదాలు తగ్గించాలి**

**జనరల్ మేనేజర్(సేఫ్టీ, బెల్లంపల్లి రీజియన్)కె.హరినారాణ గుప్తా**

**నస్పూర్, ప్రభాతవార్త**

ప్రమాద రహిత ఉత్పత్తికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బెల్లంపల్లి రీజియన్ జనరల్ మేనేజర్ (సేఫ్టీ)కె.హరినారాయణ గుప్తా అన్నారు. సోమవారం శ్రీరాంపూర్ ఏరియాలోని ఎస్సార్పీ 3,3ఏగని ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో భూగర్భ గనుల్లో పాటించాల్సిన రక్షణ సూత్రాలు, తీసుకోవాల్సిన ఆరోగ్య జాగ్రత్తలపై ఉద్యోగులకు ఆయన అవగాహన కల్పించారు. ఉద్యోగులతో రక్షణ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా జియం (సేఫ్టీ, బెల్లంపల్లి రీజియన్) మాట్లాడుతూ ఉద్యోగులు తమ సూపర్‌వైజర్ అధికారుల మార్గదర్శకాలు, సూచనలు పాటిస్తూ రక్షణతో కూడిన ఉత్పత్తి ఉత్పాదకతకు కృషి చేయాలన్నారు. భూగర్భ గనుల్లో మానవ తప్పిదాలతో జరిగే ప్రమాదం తగ్గించాలని సూచించారు. నిర్లక్ష్యం, అజాగ్రత్త, తొందరపాటుతో పనులు నిర్వహించి ప్రమాదాల బారిన పడొద్దని సూచించారు. ఉద్యోగులు ఆహార నియమాలు పాటిస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. రక్తపోటు, మధుమోహం వంటి వ్యాధులకు గురి కాకుండా నిత్యం యోగా, వ్యాయామం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేనేజర్ చంద్ర ముర్మ, ఈ.మహేందర్ గౌడ్, సంక్షేమ అధికారి గౌస్, ఫిట్ ఇంజనీర్ వై.ప్రేమ్ కుమార్, సీనియర్ అండర్ మేనేజర్లు కె.అరుణ్ కుమార్, ఎన్,మధుసూదన్ రావు, కె.పూర్ణచందర్, ఇంజనీర్ సాయి శ్రావణ్, తెబొగకాసం ఫిట్ కార్యదర్శి ఆర్. గోపాల్, ఏఐటియూసి ఫిట్ కార్యదర్శి, ఏ.మురళి చౌదరి, అధికారులు ఉద్యోగులు అధికారులు పాల్గొన్నారు.




## ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యల పరిష్కారం

**జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) సబావత్ మోతిలాల్**

**నస్పూర్, ప్రభాతవార్త**

ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో బెల్లంపల్లి రాజస్వ మండల అధికారి సురేష్‌తో క లిసి అర్జీదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. భీమిని మండలం మల్లిడి గ్రామానికి చెందిన మలిశెట్టి రామయ్య తన తండ్రి పేరిట ఉన్న భూమిని తన పేరిట పట్టా చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల మాతాశిశు ఆసుపత్రిలో ఓటి అసిస్టెంట్ పని చేయుచున్న గొగర్ల సతీష్ కుమార్ తనకు పిఎం సమస్య పరిష్కరించి పిఎఫ్ నగదు ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం జిడి నగర్‌కు చెందిన సూర సమమ్మయ్య తాను మందమర్రి మండల క్యాతనపల్లి శివారులో రిజిస్ట్రేషన్ దస్తావేజు ద్వారా భూమి కొనుగోలు చేశామని ఇట్టి భూమి తన పేరిట మ్యుటేషన్ చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. దండేపల్లి మండలం ముత్యంపేట గ్రామానికి చెందిన కొండ సతీష్ తన దరఖాస్తులో నూతన గ్రామ పంచాయతీ కార్యాలయ భవన నిర్మాణంలో గ్రామ పంచాయతీ కార్యాలయ భూమి కబ్జాకు గురవుతుందని, అధికారులతో సర్వే చేయించి హద్దులు నిర్ణయించి ప్రభుత్వ భూమిని కాపాడాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## చొప్పదండి మండల సోషల్ మీడియా సమావేశం

**చొప్పదండి ప్రభాతవార్త:**

బూర్గుపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండల సోషల్ మీడియా సమావేశం నిర్వహించారు. బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా చొప్పదండి మండల కన్వీనర్ దీకొండ రమేష్ ఆద్వర్యంలో ఘనంగా సోషల్ మీడియా సమావేశం నిర్వహించారు. అన్ని గ్రామాల కమిటి సభ్యులు హజరైనారు. ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ మాట్లాడుతూ సోషల్ మీడియా ద్వారా సంక్షేమ పథకాలను ప్రచారం చేస్తూ, అభివృద్ధి పథకాలు ప్రతి గడప గడపకు చేరేలా చూడాలని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ కోసం అన్ని గ్రామాల సోషల్ మీడియా కార్యకర్తలు గ్రౌండ్ లెవల్‌లో కష్టపడాలని సూచించారు. సోషల్ మీడియా కార్యకర్తలు భవిష్యత్తులో రాజకీయంగా ముందుకు వెళ్లాలని అన్నారు. నాయకత్వం పెంపొందించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి నియోజకవర్గం సోషల్ మీడియా కన్వీనర్ విలాసాగరం శ్రీకాంత్, పట్టణ బిఆర్ఎస్‌వి అద్యక్షులు నరేష్ రావణ్, వివిధ గ్రామాల కమిటి సభ్యులు జాడి చంద్రయ్య, బండారి సంపత్, యుగేందర్, శైలేష్, ఉదారం వేణు, సతీష్, అనిఫ్, పాషా, మహేష్, అనిల్, నాగరాజు, మండల శ్రీను, పెద్దెల్లి ప్రభాకర్, శేఖర్, తదితరులు పాల్గోన్నారు.



# కొత్తపల్లిలో అఖిలపక్ష నాయకుల మహా ధర్నా

గంభీరావుపేట, ప్రభాతవార్త:



దళిత బంధు, గృహలక్ష్మి, డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు నిర్మించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడాన్ని నిరసిస్తూ గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామంలో సోమవారం అఖిలపక్షం నాయకులు మహా ధర్నా నిర్వహించారు. అర్హులకు ప్రభుత్వ పథకాలు అమలు చేయాలని లేని పక్షంలో నిరసన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. పదివేల జనాభా కల్గిన గ్రామంలో 17 ఇండ్లు ఎవ్వరికి సరిపోతాయన్నారు. దాదాపు 300పై బడి నిరుపేదలు ఇండ్లు లేక అద్దె ఇండ్లలో నివసిస్తున్నారన్నారు. అదేవిధంగా దళిత బంధు, బీసీ బంధు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు శివసేన కార్యదర్శి గౌటు గణేష్, జిల్లా బీజేవైఎం ఉపాధ్యక్షులు పెద్దూరి పర్శరాములుగౌడ్, కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు మేడ భాస్కర్, జిల్లా బీసీ సంఘం నాయకులు బట్టు ప్రవీణ్, నాయకులు గుర్రం రాజు, అన్వేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దమ్మ శ్రీనివాస్, గణేష్ విఠల్, అనిల్‌లతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## హార్ట్ స్ట్రోక్‌తో మరణించిన శాలివాహన సంఘ మండల అధ్యక్షుడు

చిగురుమామిడి, ప్రభాతవార్త



చిగురుమామిడి మండల శాలివాహన సంఘ అధ్యక్షుడు నాంపెల్లి కొమురయ్య (55) గత రెండు రోజులుగా హార్ట్ స్ట్రోక్‌తో బాధ పడుతూ కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ సోమవారం రోజున వేకువ జామున మరణించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడికి భార్య, కొడుకు, కూతురు ఉన్నారు. సుందరగిరి గ్రామానికి చెందిన కొమురయ్య మరణం బాధాకరమని శాలివాహన సంఘ నాయకులు కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాడ సానుభూతిని సంతాపాన్ని తెలిపారు. పరామర్శించిన వారిలో సర్పంచ్ శ్రీమూర్తి రమేష్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మామిడి అంజయ్య, శాలివాహన సంఘ నాయకులు నారాయణపురం శ్రీకాంత్, నారాయణపురం సంపత్, దరిపెల్లి స్వామి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. కొమురయ్య మరణం పట్ల గ్రామస్థులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

## ఎమ్మెల్యే రసమయి కృషితో గ్రామం అభివృద్ధి

మానకొండూర్, ప్రభాతవార్త :



మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ కృషితో గ్రామాన్ని అన్నిరంగాలలో అభివృద్ధి చేశామని ఊటూర్ గ్రామ సర్పంచ్ ఎలగందుల సుదర్శన్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని ఊటూర్ గ్రామంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఆయన పాలకవర్గంతో కలిసి ప్రారంభించారు. గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవనం రూ.20లక్షలు, ఎస్సీ కమ్యూనిటీహాల్ రూ.8.60లక్షలు, ఎస్సీ స్మశానవాటిక రూ.4లక్షలు, గౌడసంఘ భవనం రూ.8.60లక్షలు, అంతర్గత, సీసీరోడ్లు రూ.25లక్షలు, రెడ్డి సంఘం, శాలివహనసంఘం, ముదిరాజ్‌సంఘం భవనాలకు రూ.12లక్షలు మంజూరు అయ్యాయి. ఈ సందర్భంగా సర్పంచ్ సుదర్శన్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పాలనలో ఊటూరు గ్రామం ఎంతో అద్భుతంగా అభివృద్ధి చెందిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గోపు మమతశ్రీనివాస్‌రెడ్డి, ఉపసర్పంచ్ ఫోరంమండల అధ్యక్షుడు రామిడి శ్రీనివాస్‌రెడ్డి, ముద్దసాని శ్రీనివాస్‌రెడ్డి, వార్డు సభ్యులు, మహిళలు గ్రామస్థులు పాల్గొన్నారు.

## హస్తకళ నైపుణాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి

గంభీరావుపేట, ప్రభాతవార్త:

హస్తకళ నైపుణ్యాన్ని ప్రతీ విధ్యార్థిని సద్వినియోగం చేసుకోవాలని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి కోరారు. సోమవారం గంబీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో హస్తకళ నైపుణ్యం శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కోర్స్ ద్వారా బాలికలకు ఎంతో ఉపయోగపడుతుందని, వారి కాళ్లపై వారు నిలబడి ఆదాయాన్ని మరియు తమమీద భరోసను పెంపొందించుకోవచ్చునన్నారు. ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కన్వీనర్ వాణి ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఇట్టి కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ పిట్ల దాసు, ఐక్యూ ఏసీ కో-ఆర్డినేటర్ శ్రీవల్లి, సీనియర్ అధ్యాపకులు కృష్ణమూర్తి, అధ్యాపక బృందం ధర్మపురి, బిక్షమయ్యలతో పాటు పలువురు విద్యార్ధినిలు తదితరులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాలను శంఖుస్థాపన చేసిన జడ్‌పిటిసి, ఎంపిపి

శంకరపట్నం, ప్రభాత వార్త:



శంకరపట్నం మండలంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంఖుస్థాపనలను సోమవారం ప్రారంభోత్సవాలను జడ్‌పిటిసి లింగంపల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎంపిపి ఉమ్మెత్తల సరోజన చేశారు. ఈ సందర్భంగా వారు కేశవపట్నంలో చేపల మార్కెట్ శంఖుస్థాపన, నేతకానీ కులసంఘ భవన నిర్మాణంకి భూమి పూజ చేశారు. తహశీల్దార్ కార్యాలయంలో లబ్ధిదారులకు గృహలక్ష్మి ప్రోసిడింగ్స్ ఆర్డర్స్, కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కొత్తగట్టు గ్రామంలో గోదాం ప్రారంభించి కొత్తగట్టు శ్రీ మత్స్యగిరింద్ర స్వామి దేవస్థాన ఆవరణలో దాతల సహకారంతో నూతనంగా నిర్మించబడిన శ్రీ మత్స్యగిరింద్ర స్వామి భారీ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని విగ్రహ ఆవిష్కరణ చేశారు. కేశవపట్నం గ్రామానికి చెందిన నేతకాని మహిళలు పార్టీలో చేరగా వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ అనుపమ, ఎంపిడివో శ్రీవాణి, ఎంపిఓ బషీరుద్దీన్, దేవాలయ చైర్మన్ మలహాల రావు, హుజురాబాద్ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ చౌడమల్ల వీరస్వామి, సర్పంచులు, ఎంపిటిసిలు, దేవాలయ పాలకవర్గం పాల్గొన్నారు.

## యవకులు అన్ని రంగాల్లో ముందుకు రావాలి

### -ఎన్ఎస్ఆర్ గ్రూప్స్ అధినేత నాయినేని సంపత్‌రావు



గంభీరావుపేట, ప్రభాతవార్త:

స్వయం ఉపాధికల్పనలో యవకులు అన్ని రంగాల్లో ముందుకు రావాలని ఎన్ఎస్ఆర్ గ్రూప్స్ అధినేత నాయినేని సంపత్‌రావు కోరారు. సోమవారం గంభీరావుపేట మండల కేంద్రంలో భారత్ మిల్క్ పార్లర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యవకులు స్వశక్తిగా స్వయం ఉపాధి కల్పించుకునే విధంగా అడుగులు వేయాలని సూచించారు. తద్వారా ఉపాధి అవకాశాలు పొందుతారని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో డైరెక్టర్ నరేందర్‌రావు, జనరల్ మేనేజర్ రాజిరెడ్డి, సురేష్, కుడెల్లి భరత్, నర్సయ్య, మేనేజర్ కిషన్, చిలుక నాగరాజు, శివరాత్రి నర్సింలు, ప్రవీణ్, బుండ రమేష్, చిలుక ప్రశాంత్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## పన్నెండు మందిపై కేసు... ఆరుగురికి రిమాండ్

వీర్నపల్లి, ప్రభాతవార్తః

ఇద్దరిపై దాడి చేసిన పన్నెండు మందిపై కేసు నమోదు చేసి అందులో ఆరుగురికి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ శశిధర్‌రెడ్డి తెలిపారు. వీర్నపల్లి మండలం ఎర్రగడ్డతండాలో భీంజీ తన వ్యవసాయ పొలంలో చదును చేస్తున్నాడన్నానరు. ఈ క్రమంతో తండాకు చెందిన 12 మంది భీంజీతో పాటు చంద్రకాంత్‌పై కర్రలతో దాడి చేశారన్నారు. బాధితుడి ఫిర్యాదు మేరకు బానోతు శ్రీనివాస్, మదన్, నరేష్, మాలోతు శ్రీనివాస్, బానోత్ సుధాకర్, , ఖీమ్యా, బావుసింగ్, వినోద్, అబిలాష్, ధూమా, సంగు, విజయ్‌కుమార్‌పై కేసు నమోదు చేసి గతంలో నేర చరిత్ర ఉన్న శ్రీనివాస్, మదన్, నరేష్, మాలోతు శ్రీనివాస్, బానోతు సుధాకర్, ఖీమ్యాలను రిమాండ్‌కు తరలించామన్నారు. ఇదే ఘటనలో పోలీసుల విధులకు ఆటంకం కలిగించిన ఐదుగురిపై సిబ్బంది ప్రశాంత్, మహేందర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై వివరించారు.

## రేణికుంటలో చెక్ పోస్టు ఏర్పాటు

### - వాహానాల తనిఖీ పాల్గోన్న ఏసీపి,సీఐ

తిమ్మాపూర్,ప్రభాత వార్త:



కరీంనగర్ రూరల్ ఏసీపీ ,తిమ్మాపూర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గార్ల ఆదేశాల మేరకు ఎల్ యం డి కాలనీ పోలీసులు అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్టును సోమవారం మండలంలోని రేణికుంట టోల్ ప్లాజా వద్ద ఏర్పాటు చేయగా కరీంనగర్ ఏసీపీ,తిమ్మాపూర్ సీ.ఐ చెక్ పోస్టును సందర్శించి సిబ్బందికి తగిన సూచనలు సలహాలు ఇచ్చి వాహానాల తనిఖీ ప్రారంబించినట్లు ఎల్ యం డి ఎస్ ఐ ప్రమోద్ రెడ్డి తెలిపారు.

## పట్టపగలే చోరీ

### -8తులాల బంగారం, 20తులాల వెండి అపహరణ

కోరుట్ల, ప్రభాతవార్త

పట్టణంలో విలీన గ్రామమైన యెఖీన్‌పూర్‌లో జవిడి లక్ష్మీ అనే మహిళ ఇంట్లో పట్ట పగలే గుర్తు తెలియని దుండగులు ఇంట్లోకి చోరబడి బంగారు, వెండి అభరణాలు అపహరించిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. బాధితురాలు జవిడి లక్ష్మీ వివరాల ప్రకారం తన తండ్రి ఆరోగ్యం బాగోలేక ఆదివారం భద్రాచలం ఆస ్పత్రికి వెళ్లామని, తన భర్త దుబాయ్‌లో ఉంటాడని, ఇంట్లో తన అత్త గంగు ఒక్కతే ఉందన్నారు. బతుకమ్మ చీరల కోసం సోమవారం ఉదయం 11.30లకు గంగు వెళ్లి మధ్యాహ్నం 1.30లకు ఇంటికి వచ్చిందన్నారు. ఈ క్రమంలో ఇంట్లోకి వెళ్లి చూడగా, ఇంట్లో గుర్తు తెలియని దుండగులు చొరబడి ఇంట్లో ఉన్న 8తులాల బంగారం, 20తులాల వెండి అభరణాలు దొంగిలించినట్లు వివరించారు. బాధితురాలు లక్ష్మీ ఫిర్యాదు మేరకు ఎస్సై కిరణ్‌కుమార్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

## రేగుంట ఆల్ యూత్ అసోసియేషన్, స్పోర్ట్స్ క్లబ్ సభ్యులకు కెసిఆర్ స్పోర్ట్స్ కిట్ అందజేత

మల్లాపూర్ - ప్రభాతవార్త :



తెలంగాణ యువత కోసం యువకులలో ఉన్న క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించడానికి తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కెసిఆర్ స్పోర్ట్స్ కిట్‌ను మండలంలోని రేగుంట గ్రామంలో రేగుంట ఆల్ యూత్ అసోసియేషన్, స్పోర్ట్స్ క్లబ్ సభ్యులకు సోమవారం సర్పంచ్ కుందేళ్ళ నర్సయ్య అందజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు గణవేని మల్లేస్‌యాదవ్, మాజీ సర్పంచ్ నిమ్మల భూమరెడ్డి, సురకంటి తిరుమతిరెడ్డి, ప్రధాన కార్యదర్శి వేములవాడ దేవరాజం, కోశాధికారి కత్తి నరేష్, కలకోట సతీస్, సభ్యులు పాల్గొన్నారు.

# మల్యాలలో ఆగమేఘాలపై అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు

మల్యాల, ప్రభాత వార్త:



మధ్యాహ్నం 12 గంటలకి ఎన్నికల కోడ్ ప్రకటన రాబోతుందన్న సమాచారంతో మల్యాల మండలంలో పలు గ్రామాల్లో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలను ఆగమేఘాలపై నిర్వహించారు. కోడ్ అమలుకు ముందే మల్యాల ఎంపిపి మిట్టపల్లి విమల, సర్పంచుల ఫోరం అధ్యక్షులు మిట్టపల్లి సుదర్శన్ ఆధ్వర్యంలో ప్రారంభోత్సవ నిర్వహించారు. కొత్తపేట వద్ద నిర్మించిన బస్ షెల్టర్ ని నిర్మాణానికి మూడు లక్షల విరాళం అందించిన ముదిరాజ్ యూత్ విభాగం అధ్యక్షులు దొంతరవేణి శేఖర్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా బస్ షెల్టర్ నిర్మాణానికి సహకరించిన శేఖర్ ని సర్పంచ్ సుదర్శన్ శాలువాతో సన్మానించి అభినందించారు. కాగా మల్యాల సింగిల్ విండో నూతన భవనంతో పాటు రామన్నపేట, మేడంపల్లి లో నిర్మించిన గ్రామపంచాయతీ భవనాలను, మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన భవనం కూడా ప్రారంభించారు. ఓగులాపూర్ లో మహిళా సంఘ భవనం తక్కలపల్లిలో కమ్యూనిటి భవనం పనులను కూడా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ అధ్యక్షులు జనగాం శ్రీనివాస్, రైతుబంధు అధ్యక్షులు రాజేశ్వర్ రెడ్డి, రామన్నపేట సర్పంచ్ గడ్డం జలజ మల్లారెడ్డి, మేడంపల్లి సర్పంచ్ రైతు గంగ మహేశ్వరి రవి, ఓబులాపూర్ సర్పంచ్ పొన్నం సరోజ మల్లేశం, తక్కలపల్లి సర్పంచ్ కుమారస్వామి, తాటిపల్లి సర్పంజ్ జ్యోత్స్న వేణు వర్మ, మార్కెట్ కమిటి ఉపాధ్యక్షులు శివ కుమార్, ఉప సర్పంచ్ పోతరాజు శ్రీనివాస్, సింగిల్ విండో డైరెక్టర్ తాటిపల్లి శ్రీనివాస్ రెడ్డి, తాటిపాముల రాజేందర్, సీఈవో గోవర్దన్, తెలంగాణ యువ చైతన్య ఫౌండేషన్ అధ్యక్షులు కీసరి గణేష్ (ఆర్మీ) ముదిరాజ్ సంఘం అధ్యక్షులు బొజ్జ నర్సయ్యలు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త



## ఎంపీపీని పరామర్శించిన సంజయ్

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:



మండలంలోని వెంకటాపూర్ గ్రామానికి చెందిన తోట వెంకటేష్ తండ్రి భూమయ్య ఇటీవల మరణించగా వారి కుటుంబసభ్యులను కోరుట్ల నియోజవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి కల్వకుంట్ల సంజయ్,ఎంపీపీ తోట నారాయణలు పరామర్శించారు.ఆయన వెంట గ్రామ శాఖ అధ్యక్షుడు భాష గంగారెడ్డి, వెంకటేశ్వర దేవాలయ చైర్మెన్ కటుకం రాజేష్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## వైద్య విద్యార్థినికి విరాళం అందజేసిన యుప్ టివి అధినేత

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలం కనపర్తి గ్రామానికి చెందిన పర్లపల్లి ప్రజ్ఞాశ్రీ తల్లిదండ్రుల అభ్యర్థన మేరకు యుప్ టివి అధినేత పాడి ఉదయనందన్ రెడ్డి ఆ విద్యార్థినికి కోర్స్ పూర్తయ్యే వరకు ప్రతి ఏటా తమ రైతు బంధు డబ్బుల నుండి అందజేస్తున్నారు. అందులో భాగంగానే సోమవారం 4వ సంవత్సరం చదువుతున్నందున 20వేలు ఆమెకు అతని ప్రతినిధి బృందం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఐలయ్య, ప్రతినిధి బృందం శ్రీధర్, చిట్టి, లోకేష్, వంశీ కృష్ణ, బుర్ర సాగర్, చిన్నాల శ్రీకాంత్, రాకేష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు పక్కన వ్యవసాయ బావిలోకి దూసుకెళ్ళిన వ్యాన్

చిగురుమామిడి, ప్రభాతవార్త



చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామంలో సోమవారం రోజున సాయంత్రం సమయంలో రోడ్డు పక్కన గల ఓ వ్యవసాయ బావిలోకి డ్రైవర్ నిర్లక్ష్యంతో వ్యాన్ దూసుకెళ్ళి నీట మునిగింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నవాబుపేట గ్రామంలోని మదీనా పౌల్ట్రీ ఫామ్‌లో కోడిగుడ్లు నింపు కోవటానికై వెళుతున్న క్రమంలో సుందరగిరి, నవాబుపేట గ్రామాల మధ్యలో రోడ్డు పక్కకు ఉన్న ఓ వ్యవసాయ బావిలోకి (టీఎస్ 16యూసి6154) నెంబర్ గల వ్యాన్ డ్రైవర్ అజాగ్రత్త వలన బావిలోకి దూసుకెళ్ళింది. కొద్ది సేపట్లోనే అట్టి వ్యవసాయ బావిలో వ్యాన్ నీట మునిగిపోయింది. అందులో ఉన్న డ్రైవర్ ఎండీ గౌస్‌ఖాన్‌తో కలిపి నలుగురు వ్యక్తులు గాయాలతో బయటపడినట్లు తెలిసింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బి రాజేష్ తెలిపారు. ప్రస్తుతానికి క్షతగాత్రులు పూర్తి వివరాలు తెలియాల్సి ఉన్నవి.

## నూతన గ్రంథాలయ భవనం ప్రారంభం

కోరుట్ల, ప్రభాతవార్త



పాఠకుల కోసం స్థానిక పోలీసు స్టేషన్ సమీపంలో గల నూతనంగా నిర్మించిన గ్రంథాలయ భవనాన్ని, అలాగే పట్టణంలోని కళాశాల మైదానంలో వాలీబాల్ కోర్టు వద్ద ఏర్పాటు చేసిన హైమస్ లైట్స్ ను కోరుట్ల మున్సిపల్ చైర్మెన్ అన్నం లావణ్యఅనీల్, మున్సిపల్ వైస్ చైర్మెన్ గడ్డమీది పవన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల బీఆర్ఎస్ అభ్యర్థి కల్వకుంట్ల సంజయ్‌కుమార్, కౌన్సిలర్లు పెండం గణేష్, జిందం లక్ష్మీనారాయణ, పుప్పాల ఉమాదేవిప్రభాకర్, వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు అబ్దుల్ మజీద్, అధ్యక్షుడు గుంటుక విజయ్‌కుమార్, కార్యవర్గ సభ్యులు, సీనియర్ నాయకులు, యూత్ నాయకులు పాల్గొన్నారు.

## ఖోఖో విజేతలకు అభినందన

కోరుట్ల, ప్రభాతవార్త



కోరుట్ల పట్టణంలో అండర్ -14, అండర్ -17క్రీడాకారుల జిల్లా స్థాయి బాలుర ఖోఖో పోటీల్లో మొదటి స్థానం సాధించిన విజేతలను కోరుట్ల సీఐ ప్రవీణ్‌కుమార్ అభినందించారు. కోరుట్ల స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో అత్యుత్తమ శిక్షణ పొంది పోటీల్లో విజయం సాధించడం అభినందనీయమని, ఇదే క్రీడా స్ఫూర్తితో మరెన్నో విజయాలు సాధించాలన్నారు. మోహన్‌రావుపేట్ పంచాయితీ కార్యదర్శి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈవెంట్‌లో శిక్షణ పొందిన హరీష్, సాయికుమార్, ప్రణయ్, సతీష్‌లు నలుగురు పోలీసు రిక్రూట్‌మెంట్‌లో ఉద్యోగం సాధించగా వారి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పీఈటీ వెంకట్‌రెడ్డి గంగాధర్, లక్ష్మీనారాయణ, శ్రీనివాస్, రవి, రాజు, హ్యాండ్ బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు సాగర్, కౌన్సిలర్లు పెండెం గణేష్, జిందం లక్ష్మీనారాయణ, క్రీడాకారులు ఎంఎ.బారీ, రాజేష్, ఆమేర్, విజయ్, రషీద్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వెల్ఫేర్ ఆఫీసర్‌ను కలిసిన అంగన్‌వాడీలు

కోరుట్ల, ప్రభాతవార్త

జగిత్యాల జిల్లా వెల్ఫేర్ అధికారిగా డాక్టర్ ఆడెపు భాస్కర్ ఇటీవల పదవీ బాధ్యతలు స్వీకరించగా అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ లీడర్లు సాయిశ్వరి, భాగ్య, వనిత, రాజమణి, ప్రేమ్, పద్మ, మమత, దయావతి తదితరులు పాల్గొన్నారు.

## కొత్త బజాజ్ పల్సర్ ఎన్ 150ఆవిష్కరణ

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని కనకప్రియ మోటర్స్ బజాజ్ షోరూంలో కొత్త బజాజ్ పల్సర్ ఎన్ 150వాహనాన్ని కోరుట్ల నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి కల్వకుంట్ల సంజయ్‌కుమార్ ఆవిష్కరించారు. బజాజ్ కంపెనీ నుండి విడుదలైన ఈ ద్విచక్రవాహనం భారతదేశం మార్కెట్లో మంచి ఆదరణ ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్‌పట్టణాధ్యక్షుడు అన్నం అనీల్, మున్సిపల్ వైస్ చైర్మెన్ గడ్డమీది పవన్, నాయకులు పుప్పాల ప్రభాకర్, పూల్‌సింగ్, సనావొద్దీన్, పుప్పాల నాగరాజు, షోరూం నిర్వాహకులు మచ్చ రాము తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ మాజీ చైర్మెన్ గంద్ర రాజనర్సింగరావు వర్ధంతి వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త

పట్టణ మున్సిపల్ మాజీ చైర్మెన్ గంద్ర రాజనర్సింగరావు 7వ వర్ధంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద ఆయన భారీ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి, ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా కోరుట్ల బీఆర్ఎస్ అభ్యర్థి కల్వకుంట్ల సంజయ్‌కుమార్, మున్సిపల్ చైర్మెన్ అన్నం లావణ్యఅనీల్, ప్రముఖ వైద్యులు అనూప్‌రావు, మాజీ కౌన్సిలర్ గంద్ర శిల్పలు మాట్లాడుతూ కోరుట్ల పట్టణాభివృద్ధి నర్సింగరావు చేసిన సేవలు మరువలేనివని, ఆయన మృతి కోరుట్ల పట్టణ ప్రజలకు తీరని లోటన్నారు. అనంతరం అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు అన్నం అనీల్, చీటి వెంకట్రావ్‌లతో పాటూ పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ఆత్మీయ సన్మానం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

స్థానిక సిఇఆర్ క్లబ్‌లోనూతనంగా వచ్చిన సేవా అధ్యక్షురాలు మాలతి సూర్యనారాయణకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, మందమర్రికి బదిలీపై వెళ్లిన సేవా అధ్యక్షురాలు సవితా మనోహర్‌కు సోమవారం ఆర్జీ 2 ఏరియా సేవా మహిళల తరుపున ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఏరియా



జిఎం ఎల్వి.సూర్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్ సుజాత రాజేంద్ర ప్రసాద్‌ను కూడా సేవా మహిళలు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్, సంక్షేమాధికారి ఓంకారి బాబు, సేవా కో ఆర్డినేటర్ బి.దేవారెడ్డి, సేవా మహిళలు, ప్యాకల్టీ మహిళలు క్రాంతి, సుజాత, రాజేశ్వరీ, మంజుల, లత, పద్మ, విజయలక్ష్మీ, కిరణ్మయి, విజయలక్ష్మి తదితరులున్నారు.

# కుల సంఘాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

- అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి
- పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి
- జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



కుల సంఘాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పేర్కొన్నారు.జగిత్యాల పట్టణ గొల్లపల్లి రోడ్డు సోమవారం రూ.10 లక్షల నిధులతో జగిత్యాల పట్టణ గౌడ సంఘ భవనానికి శంకుస్తాపన చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్,జిల్లా గ్రంథాలయ ఛైర్మన్,జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు డాక్టర్ చంద్రశేఖర్‌గౌడ్. ఎమ్మెల్యే మాట్లాడుతూ పురాతన కాలం నుండి ఈత తాటికల్లు ఆర్యోగానికి మంచిదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గౌడ కుల వృత్తికి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు.రాష్ట్రంలో 4 కోట్ల ఈత తాటి మొక్కలు నాటామని,4 లక్షల ఈత తాటి మొక్కలు జగిత్యాల నియోజకవర్గంలో నాటడం జరిగిందని అన్నారు.ఈత వనాలలో ఈత తాటి మొక్కలు నాటి,బోర్ వేయడం జరిగిందని అన్నారు.చెట్టు ఎక్కి కల్లు గీయడం అనేది చాలా సాహసోపేత మైన వృత్తి అని గౌడన్నలకు అండగా ఉంటామని అన్నారు. ఎక్సైజ్ సర్కిల్‌ను ధర్మపురి నుండి జగిత్యాలకు మార్చామని అన్నారు.నేడు గౌడన్నలకు 50 ఏండ్లకే రూ.2 వేల పెన్షన్ ఇస్తున్నామని దేశంలో ఎక్కడా లేదని అన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలో టిఆర్ నగర్‌లో అన్ని బిసి కులాలకు,గౌడ సంఘం కోసం స్థలం కేటాయించడం జరిగిందన్నారు.అన్ని వర్గాల అభ్యున్నతికి ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని అన్నారు.నీరా పాలసీతో గౌడన్నలకు మేలు అని అన్నారు.మద్యం దుకాణాలలో గౌడన్నలకు రిజర్వేషన్ కల్పించడం జరిగిందని గుర్తు చేశారు ఎమ్మెల్యే.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు తిరుపతిగౌడ్,పేరుమండ్ల రామకృష్ణ, కాసరపు రాజన్న,నాయకులు అంజయ్య, భూమాగౌడ్,ప్రసాద్,రంగు మహేష్, రాగుల రాజు, శ్రీధర్,తిరుపతి, మల్లేష్‌గౌడ్,ఎవో శ్రీనివాస్,బిఆర్ఎస్ పార్టీ, నాయకులు, అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల అభ్యున్నతికి సిఎం కెసిఆర్ కృషి

### ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



అన్ని వర్గాల అభ్యున్నతికి సిఎం కెసిఆర్ కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పేర్కొన్నారు.ఆర్ఎంపి,పిఎంపి,మ్యారేజ్ బ్యూరో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సంజయ్‌కుమార్ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో సంక్షేమ,అభివృద్ధి ఫలాలు అందించిన ముఖ్యమంత్రికి హ్యాట్రిక్ విజయం అందించాలని అన్నారు.రాష్ట్రంలో ఇప్పటి వరకు 12 లక్షల 70 వేల కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేయడం జరిగిందన్నారు.బిడి కార్మికులకు ఒక్కొక్కరికి ఇప్పటి వరకు 1 లక్ష 80 వేల వరకు వారి ఖాతాల్లో జమ అయ్యాయని అన్నారు.ఎన్నికల సమయంలో ప్రతిపక్షాలు ఇష్టారీతినా వాగ్దానాలు చేస్తున్నారని ప్రజలు నమ్మవద్దని,దేశంలో ఎక్కడా తెలంగాణలో అమలుచేసే కార్యక్రమాలు అమలు చేయడం లేదని,అందరూ గమనించాలని కోరారు.అందరి మద్దతు ఉండాలని ఆకాంక్షించారు.

# ధర్మపురి పట్టణాభివృద్ధి కోసం మరింత కృషి చేస్తా

### రాష్ట్ర సంక్షేమ శాఖమంత్రి కొప్పుల ఈశ్వర్

ధర్మపురి,ప్రభాతవార్త :

ధర్మపురి పట్టణ అభివృద్ధి కోసం మరింత కృషి చేస్తానని రాష్ట్ర సంక్షేమ శాఖమంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు.ధర్మపురి మున్సిపాలిటీ పరిధిలో గల పలు వీధుల్లో సిసిరోడ్లు నిర్మాణం కోసం మంత్రి సోమవారం పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక పుణ్యక్షేత్రాన్ని ఎంతో అభివృద్ధి చెందాయని,అందులో భాగంగా ధర్మపురి క్షేత్రాన్ని సుందరంగా తీర్చిదిద్దడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో బారాసా ప్రజా ప్రతినిధులు,నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరికీ అండగా బిఆర్ఎస్ ప్రభుత్వం

### జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

ప్రతి ఒక్కరికీ అండగా బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నదని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ పేర్కొన్నారు.జగిత్యాల పట్టణ హనుమాన్ వాడలో జగిత్యాల జిల్లా మ్యారేజ్ బ్యూరోస్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్‌లు కూతురు రాజేష్,తోట మల్లీకార్జున్,నాయకులు టివి సత్యం,పురుషోత్తం రావు,అసోసియేషన్ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# ఛలో హైదరాబాద్ కార్యక్రమానికి తరలిన బిఎస్‌పి నాయకులు

గోదావరిఖని, ప్రభాతవార్త.

మాన్యవర్ కాన్షిరాం వర్ధంతి సభకు అంబటి నరేష్ యాదవ్ ఆధ్వర్యంలో రామగుండం నియోజక వర్గం నుంచి బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు, కార్యకర్తలు హైదరాబాద్‌కు సోమవారం తరలివెళ్లారు. రామగుండం నియోజక వర్గ బిఎస్ పార్టీ అధ్యక్షులు అంబటి నరేష్ బస్సు ముందు జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం అంబటి నరేష్ మాట్లాడుతూ కాన్షిరాం 17వ వర్ధంతి సందర్భంగా పార్టీ అధ్యక్షులు ఆర్‌ఎస్.ప్రవీణ్ కుమార్ పిలుపు మేరకు హైదరాబాద్‌కు బయలు దేరడం జరిగిందని, ప్రస్తుత దొరల తెలంగాణలో బహుజనులకు రాజ్యాధికారం సాధించడానికకి కాన్షిరాం ఆలోచన విధానమే సరైన మార్గమని, బిఎస్‌పి ద్వారానే అది సాధ్యపడుతుందని అన్నారు. తరలివెళ్లిన వారిలో నాయకులు క్రిష్ణ, రమేష్, రవి, సాయి, సుమన్, శరత్, కిరణ్ తదితరులున్నారు.

# ఎలిగేడు పోషక మాసోత్సవాలు

ఎలిగేడు,ప్రభాతవార్త :



గర్భిణీలు తల్లులు పోషకాహారం తీసుకోవడం వల్ల పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని ఎంపీపీ స్రవంతి అన్నారు. సోమవారం ఎలిగేడు గ్రామపంచాయతీలో పోషక అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీపీ స్రవంతి మాట్లాడుతూ ప్రతిరోజు మనం తీసుకునే ఆహారంలో విటమిన్లు ఉండే పప్పులు,ఆకుకూరలు మిల్లెట్స్ తాజా ఆకుకూరలు కూరగాయలు తీసుకోవడం వల్ల ఉపయోగముంటుందన్నారు. పిల్లలకు అక్షరాభ్యాసం గర్భిణులకు శ్రీమంతాలు అన్నప్రాసన చూపించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సింధుజ,అంగన్వాడీ సూపర్వైజర్ సూర్యకళ, అంగన్వాడీ కార్యకర్తలు వసంత,జ్యోతి,స్వరూప,సూర్యకళ,ఓదేశ్వరిలతో పాటు గర్భిణీలు తల్లులు పిల్లలు పాల్గొన్నారు.


# అభివృద్ధికి మరో పేరు దాసరి

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :



గత తొమ్మిది సంవత్సరాలుగా పెద్దపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి అని ఆయన సతీమణి దాసరి పుష్పలత పేర్కొన్నారు. సోమవారం ఆమె మండల కేంద్రంలో ఇంటింటికి ప్రచారంలో భాగంగా పెద్దపల్లి నియోజకవర్గానికి గత 9 సంవత్సరాలుగా కోట్లాది రూపాయలతో పెద్దపల్లి నియోజకవర్గ రూపురేఖలు మార్చారని ఆమె అన్నారు. వచ్చే ఎన్నికలలో మచ్చటగా మూడోసారి ఆయన గెలుపుకు అందరూ పాటుపడాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఆమెతోపాటు మండల ఉపాధ్యక్షురాలు జూకంటి శిరీష,మహిళలు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త



# నూతన జిల్లా సంక్షేమ అధికారిని స్వాగతించిన టిఎన్జీవోలు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా నూతన జిల్లా సంక్షేమ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ ఆడెపు భాస్కర్‌ను జగిత్యాల జిల్లా టిఎన్జీవో అధ్యక్షులు భోగ శశిధర్,జిల్లా కార్యదర్శి నాగేంధర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఉద్యోగులు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి డాక్టర్ ఆడెపు బాస్కర్ మాట్లాడుతూ ఉద్యోగులందరూ సమన్వయంతో పనిచేసి జిల్లాను ముందు వరుసలో ఉంచేలా పనిచేద్దామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో టిఎన్జీవో నాయకులు రవీంధర్,మధుకర్,సుగుణాకర్, రాజేశం,మమత,కె.శైలజ,ఎం.శైలజ,భాగ్య,నీలిమ,ఉద్యోగులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా

ధర్మపురి,ప్రభాతవార్త :



సంక్షేమ పథకాలు అర్హులైన పేదవారికి కాకుండా,అర్హతలేని బారాసా ప్రజాప్రతినిధులకు,కార్యకర్తలకు కట్టబెట్టడం ఎంతవరకు సమంజసమని పేర్కొంటూ కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో సోమవారం తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్‌కుమార్ మాట్లాడుతూ దళితబంధు లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ అనేది కలెక్టర్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించి,అర్హులైన నిరుపేదలను ఎంపిక చేయడం జరుగుతుందని భావించామని,కానీ లబ్దిదారుల ఎంపిక పారదర్శకంగా లేదని పేర్కొన్నారు.మంత్రి దళితబంధును బరాసా బంధుగా మార్చారని విమర్శించారు.అర్హతలేని వారికి ప్రభుత్వ పథకాలు అందించడం ఎంత వరకు సమంజసం అని,మంత్రి కొప్పుల ఈశ్వర్ కేవలం భరాసా నాయకులకు మాత్రమే మంత్రిగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.దళితబంధుకు సంబంధించి అనర్హులైన వారిని వెంటనే జాబితా నుండి తొలగించి,అర్హులైన వారి బ్యాంక్ ఖాతాలో జమ అయ్యేటట్లు మంత్రి చూడాలని డిమాండ్ చేశారు.అనంతరం తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సంగనబట్ల దినేష్,వేముల రాజేష్,సింహరాజ్ ప్రసాద్,కుంట సుధాకర్,మొగిలి,శ్రావణ్,అప్పం తిరుపతి,లక్ష్మణ్, రఫీయొద్దిన్,సత్యనారాయణ,లక్ష్మణ్,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల ధరూర్ క్యాంపు కార్యాలయంలో పారిశుద్ధ్య విధులు నిర్వర్తించే జగిత్యాల అర్బన్ మండల ధరూర్ గ్రామానికి చెందిన కొత్తపెల్లి రాజయ్య గుండె పోటుతో మరణిం చగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.వెంట కోలుగురి దామోదర్‌రావు, సురేంధర్,మహేష్,బ్రహ్మాండ బెరి నరేష్, రాము,నరేంధర్, జలేంధర్‌రావు, వొద్ది శ్రీలత,ప్రభాకర్,వెంకట్,తదితరులు పాల్గొన్నారు.

# ఏసియన్ క్రీడల్లో భారత్ విజయం పట్ల ఘనంగా సంబురాలు

మల్లాపూర్ – ప్రభాతవార్త :
ఏసియన్ క్రీడల్లో భారత క్రీడారులు 107 పథకాలు సాధించి భారతదేశాన్ని నాల్గవ స్థానంలో నిలిపినందుకు హర్షం వ్యక్తం చేస్తూ మండలంలోని చిట్టాపూర్ గ్రామంలో గ్రామస్థులు జాతీయ పథకాన్ని ప్రదర్శిస్తూ సోమవారం ర్యాలీ నిర్వహించారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ గతంలో ఎప్పుడూ లేని విధంగా మొట్టమొదటిసారిగా ఏసియన్ క్రీడల్లో పథకాలు సాధించడం పట్ల అనందదాయకమని క్రీడలకు భారతదేశం పుట్టినిల్లుగా మారిందని ఇట్టి విషయాన్ని స్ఫూర్తిగా తీసుకుని ప్రతి గ్రామంలో గ్రామస్థులు యువతను క్రీడల్లో ప్రోత్సాహించాలని తద్వారా అనేక మంది క్రీడాకారులు తయారవుతారాని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సాయి, ఎంపిటిసి మైస లక్ష్మి, కార్యదర్శి ప్రవీణ్, సామాజిక కార్యకర్త, విష్ణువర్ధన్ రాజు, కారోబార్ సత్యనారాయణ, నరేష్, పోశెట్టి, మురళి, హరిప్రసాద్, అభిషేక్, తదితరులు పాల్గొన్నారు.

# పల్సర్ ఎన్ 150ని ఆవిష్కరించిన టిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి

మెట్‌పల్లి అర్బన్ – ప్రభాతవార్త :
విజేత ఆటోమొబైల్ నూతన వాహనం ఎన్150ని ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు తనయుడు, టిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డా.కల్వకుంట్ల సంజయ్ సోమవారం పట్టణంలోని బజాజ్ షోరూంలో ఆవిష్కరించారు. ఇటి ట వాహనం ప్రారంభ ధర రూ.1,18,054గా ఉండి యువతను ఉత్తేజపరిచే వాహనంగా స్వదేశీ కంపెనీ అయినా బజాజ్ కంపెనీ నూతన మోడల్‌ను ఎక్కువ మైలేజ్ ఇచ్చే విధంగా బజాజ్ కంపెనీ తయారు చేసినట్లు తెలిపారు. దసరా పండుగ సందర్భంగా యువ తకు నూతన మోడ ల్‌ను రూపొం దించి వయసుతో పరి మితం లేకుండా బజాజ్ కంపెనీ అందుబాటులో ఉం చుతుందని రైతు లకు, విద్యా ర్థులకు, వ్యాపార వేత్తలకు నేటి మోడల్



స్కూల్‌లో అనుకూ లంగా అందరికీ అందు బాటులో ఉండే విధంగా రూపొందించి పరిమితమైన స్టాక్‌తో అందుబాటులో ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో షోరూం యాజ మానులు రాసమల్ల చంద్రశేఖర్, బజాజ్ ఫైనాన్సియర్ రాజు, శ్రీరామ్ ఫైనాన్స్ మేనేజర్ సుభాష్, వినయ్, సేల్స్ మేన్ అనిల్, నర్సయ్య, మోకానిక్ సిబ్బంది, పాల్గొన్నారు.

## జిల్లా వెల్ఫేర్ అఫీసర్‌ని కలిసిన అంగన్‌వాడీ టీచర్స్ , హెల్పర్స్ అసోసియేషన్

మెట్‌పల్లి – ప్రభాతవార్త :



జిల్లా వెల్ఫేర్ అఫీసర్‌గా డా.ఆడెపు భాస్కర్‌ని పట్టణంలోని అంగన్‌వాడీ టీచర్స్ , హెల్పర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం మర్యాద పూర్వంగా కలిశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకురాలు సాయిశ్వరి, భాగ్య, వనిత, రాజమణి, షమమీ, పద్మ, మమత, తదితరులు పాల్గొన్నారు.

## బిఎస్పి వ్యవస్థాపకుడు కాన్షిరాంకు ఘన నివాళులు

మెట్‌పల్లి అర్బన్ – ప్రభాతవార్త :



బిఎస్పి వ్యవస్థాపకుడు మాన్యవార్ కాన్షిరాం 17వ వర్ధంతి సందర్భంగా పట్టణాశాఖ అధ్యక్షుడు బోనగిరి అమర్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నివాళులర్పించారు. ఈ మేరకు నాయకులు మాట్లాడుతూ మాన్యవార్ కాన్షిరాం దేశంలో గొప్ప విప్లవత్మాకమైన మార్పును తెచ్చి బడుగు బలహీన వర్గాలకు ఎంతో న్యాయం చేశాడాని బిసిలకు విద్యా, ఉద్యోగ రంగాల్లో రిజర్వేషన్ల కొరకు అనాటి ప్రధాని పివి సింగ్ మీద దేశం అంతటా ఉద్యమం చేసి బిసిలకు రిజర్వేషన్లు తీసుకవచ్చిన మహనీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గోరుమంతుల ప్రభాకర్, బత్తుల లక్ష్మన్, పులి రఘు, రాంపల్లి బాలరాజు, పోట్ట లక్ష్మినర్సయ్య, బర్ల ప్రణయ్, తదితరులు పాల్గొన్నారు.

## మెట్‌పల్లిలో మేరీ మట్టి మేరీ దేశ్

మెట్‌పల్లి టౌన్ – ప్రభాతవార్త :
మేరీ మట్టి మేరీ దేశ్ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని రామ్‌నగర్‌లో స్థానిక బిజెపి శాఖ ఆధ్వర యంలో బిజెపి శ్రేణులు ఇంటింటికి తిరిగి మట్టి సేకరణ కార్యక్రమంను చేపట్టారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు జెఎన్.సునీత, సాంబారి ప్రభాకర్, గుంటుక సదాశివ, కలికోట శ్రీకాంత్, పుల్ల సౌజన్య, ఆశోక్, లావణ్య, తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆర్డీఒకు కాంగ్రెస్ వినతి

మెట్‌పల్లి – ప్రభాతవార్త :



మక్కల కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు, మాజీ సింగిల్ విండో చైర్మెన్ అల్లూరి మహేంధర్‌రెడ్డి పట్టణంలోని ఆర్డీఒ కార్యాలయంలో సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈమేరకు మహేంధర్‌రెడ్డి మాట్లాడుతూ గత వారం రోజుల క్రితం మక్కలు క్వింటాళుకు రూ.2200ధర పలికిందని, కానీ నేడు రూ.1850 నుండి 1900 వరకు మాత్రమే పలుకుతుందని దీంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారాని తెలిపారు. రైతుల అవసరాలను అసరా చేసుకుని దళారులు రోజురోజుకు ధర తగ్గిస్తున్నారాని తెలిపారు. ఇటీవల అకాల వర్షాలతో రైతులకు చేతికి పంట సరిగా రాక నష్టపోగా నేడు ధర సరిగా పలకడంతో చాలా ఇబ్బందులకు గురవుతున్నారాని ఆవేదనవ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి మర్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొమొరెడ్డి లింగారెడ్డి, తిప్పిరెడ్డి అంజిరెడ్డి, కొమ్ముల సంతోష్‌రెడ్డి, క్రాంతి కుమార్, మాజీ ఎంపిటిసి భూమేశ్వర్, రైతులు గోపిడి అక్కపెల్లి చిలివేరి దిలిప్‌గౌడ్, ఆగ బాలయ్య, రాము, ముకీమ్, తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి భవన నిర్మాణానికి భూమి పూజ

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.
యయైటింక్లయిన్‌కాలనీ పద్మశాలి సేవా సంఘానికి రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ 20లక్షల నిధులు మంజూరు చేసి, భవన నిర్మాణానికి స్థానిక హనుమాన్ నగర్‌లో సోమవారం భూమి పూజ చేశారు. పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో సంఘం అధ్యక్షులు దేవనపల్లి చక్రపాణి, ప్రధాన కార్యదర్శి సాంబారి రాజేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ కుర్మ శ్రీనివాస్, మహిళా సంఘం అధ్యక్షులు విజయ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. అనంతరం మాట్లాడుతూ కాలనీ పద్మశాలి సంఘానికి 20లక్షలు మంజూరు చేశామని, పనులు అతి త్వరలోనే ప్రారంభిస్తామని తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్ బాదె అంజలి దేవీ కిషన్ రెడ్డి, ఐలి శ్రీనివాస్, దాసరి రాజమౌళి, గూడెల్లి రాంచందర్, దాసరి బాలరాజు, పులి రాకేష్, ఆడేపు శంకర్, మండల సత్యనారాయణ, కూరపాటి ఓదెలు, చిట్టి మహేష్, సంపత్, విఠల్, కనుకుంట్ల మల్లేశ్వరీ, భారతి, రజిత, జ్యోతి తదితరులున్నారు.

# మెట్‌పల్లి వార్త



## అరుందతి కల్యాణవేదికను ప్రారంభించిన ఎమ్మెల్యే

తిమ్మాపూర్,ప్రభాత వార్త:



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మహాత్మనగర్ గ్రామంలో రూ.1 కోటీ 50 లక్షల నిధులతో నిర్మించిన అరుందతి కల్యాణ మండపాన్ని సోమవారం ప్రారంబించిన రాష్ట్ర సాంస్కృతిక సారధి చైర్మన్,మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్.ఈ కార్యక్రమంలో సర్పంచ్ జక్కని శ్రీవాణి,ఉపసర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి,రాష్ట్ర నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి,ఎలుక అంజనేయులు,సల్ల మహెందర్,కిన్నెర సారయ్య, సర్పంచ్ శంకర్,తదితరులు పాల్గొన్నారు.

## నూతన గ్రామపంచాయతీ భవనానికి భూమి పూజ

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలంలోని భీమరపల్లిలో 20 లక్షల రూపాయల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నూతన గ్రామపంచాయతీ భవనానికి స్థానిక సర్పంచ్ కల్లెపల్లి సరిత రవి కుమార్, ఎంపిటిసి ఐరెడ్డి సరోజన కిషన్ రెడ్డిలు సోమవారం భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... తెలంగాణ సిఎం కేసీఆర్. ఎమ్మెల్యే దాసరి మనోహార్ రెడ్డి నూతన గ్రామపంచాయతీకి నిధులు ఏర్పాటు చేయడమే కాకుండా గ్రామాలలో ప్రజల మౌళిక వసతుల కొరకు గ్రామాలలో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టి గ్రామపంచాయతీలకు పక్క భవనాలకు మంజూరు చేశారని తెలిపారు. నిర్మాణానికి సహకరించిన సిఎం కేసీఆర్, ఎమ్మెల్యే దాసరి మనోహార్ రెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కల్లెపల్లి సరిత రవి కుమార్, ఎంపిటిసి ఐరెడ్డి సరోజన కిషన్ రెడ్డి, ఉప సర్పంచ్ చదువు శ్రీనివాస్ రెడ్డి, రంగు ప్రతిభ రాజేష్, భీమన్న, నర్సయ్య, అంతటి కొమురయ్య, జంగా మాధవి మధు, మిట్టపల్లి రాజయ్య, సాతూరి పోచమ్మ మధునయ్య, వార్డ్ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కొండ్ర గిరి ప్రసాద్ సంస్మరణ సభ

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండల కేంద్రంలో అవ యవ దాత కొండ్ర గిరి ప్రసాద్ సంస్మరణ సభ వారి నివాసంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా హైదరాబాద్ నుంచి జీవన్దాన్ పిఆర్ఓ మహిపాల్ అలాగే యశోద హస్పటల్ స్వామి అలాగే సదాశయ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రావణ్ కుమార్, గౌరవ అధ్యక్షులు సాన రామకృష్ణ రెడ్డి, అలాగే శంకర్ లింగమూర్తి ప్రధాన కార్యదర్శి, ఎంపిపి కునారపు రేణుకా దేవి, మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ వారి కుటుంబ సభ్యులకు సన్మానం చేశారు. వీరి ఆధ్వర్యంలో వారికి సదాశయ ఫౌండేషన్ జీవన్దాన్ నుంచి జ్ఞాపకాలు ఇచ్చి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమం ఫౌండేషన్ జిల్లా అధ్యక్షులు భీష్మచారి మండల అధ్యక్షులు కొండ్ర వేణు, మెరుగు సారంగం, క్యాతం మల్లేశం, ఇప్పనపల్లి వెంకన్న పాల్గొన్నారు.

# హైదరాబాద్ ధర్నాకు వెళ్లకుండా అడ్డుకున్న పోలీసులు

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లాలో గత 14 రోజులుగా ఫిక్స్ వేతనంతో పాటు పలు సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ల సాధన కోసం ఆశా కార్యకర్తలు ఛలో హైదరాబాద్ కార్యక్రమం తలపెట్టగా ముందస్తుగా అర్థరాత్రి పలువురు ఆశాలను జగిత్యాల పట్టణ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.అర్థరాత్రి 1 గంటకు మమ్మల్ని పోలీసులు పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చి నిర్బందించడం ప్రభుత్వానికి తగదని ఆశాలు ఆగ్రహం వ్యక్తం చేశారు. మాట్లాడుతూ పెరుగుతున్న ధరలకనుగుణంగా ఆశాలకు 18 వేల పారితోషికం చెల్లించాలన్నారు.ఆశాలకు హెల్త్‌కార్డులు,రూ.5 లక్షల ప్రమాదబీమా, పిఎఫ్, ఈఎస్ఐ, రిటైర్మెంట్ సౌకర్యాలు కల్పించాలని,ఎఎన్ఎం,జిఎన్ఎం పోస్టుల్లో ఆశాలకు పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేస్తూ సోమవారం హెల్త్ కమిషనర్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టామని అక్కడికి వెళ్లకుండా అడ్డుకోవడం పోలీస్ స్టేషన్లో నిర్బంధించడం సమంజసం కాదన్నారు.అరెస్టు అయినా వారిలో వసంత,సంధ్య, లావణ్య, మంజుల,రజిత,సావిత్రి,పావని,మంజుల,లక్ష్మి,శైలజ,యమున,శ్రీదేవి,మీనా,స్వరూపమిరాబాయ్,విజయలక్ష్మి,ఆర్.సంధ్య తదితరు లున్నారు.

# గ్రామ సభ ఏర్పాటు చేయండి

### -బుగ్గారం ఎంపిడివో కార్యాలయంలో ప్రజల ధరఖాస్తు

బుగ్గారం,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా బుగ్గారంలో గ్రామ సభ ఏర్పాటు చేయాలని కోరుతూ గ్రామస్తులు పంచాయతీ కార్యాలయానికి వెళ్లగా సోమవారం వినతిపత్రం తీసుకోకుండా తిరస్కరించి పంచాయతీ కార్యదర్శి నరేంధర్ అక్కడి నుండి పారిపోయారు.ఆదివారం బుగ్గారంలో జరిగిన శంఖుస్థాఫనలు,మండల కార్యాలయాల గురించి,ఇతర కార్యక్రమాల గురించి గ్రామస్తులకు ఎలాంటి సమాచారం లేదని ప్రజలు వాపోయారు.గత గ్రామ సభల తీర్మానాలకు వ్యతిరేకంగా ఆదివారం మంత్రి కొప్పుల ఈశ్వర్‌తో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని వా రు ఆరోపిం చారు. గ్రామం నుండి వండలాన్ని తొలించే యోచనలో పాలకులు ఉన్నారని,భావిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు.కార్యాలయాలు నిర్మాణం, అభివృద్ధి పనుల విషయం,గ్రామంలో ప్రబలుతున్న జ్వ రాలు,ఆదివారం నాటి శంఖుస్థాఫనల విష యంపై,ఇతర అంశాలపై గ్రామ సభలో చర్చించి గ్రామస్తుల నిర్ణయం మేరకు తీర్మాణాలు చేయాలని వారు కోరారు.అట్టి తీర్మాణాలు మేరకే నిధులు చేపట్టాలని సూచించారు.గ్రామస్తుల కోరిక మేరకు తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం 2018 ప్రకారం వెంటనే అత్యవసర గ్రామసభ ఏర్పాటు చేయాలని కోరుతూ మండల అభివృద్ధి అధికారి కార్యాలయంలో సోమవారం వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ మాజీ అధ్యక్షులు దసర్తి పూర్ణచందర్,మాజీ ఎంపిటిసి నగునూరి చిన్నరామగౌడ్,మాజీ సర్పంచ్‌లు కేతి లచ్చయ్య,మసర్తి రాజిరెడ్డి,నీటి సంఘం మాజీ చైర్మన్ పోలంపెల్లి మల్లేశం,గ్రామ అభివృద్ధి కమిటీ కోర్ కమిటీ చైర్మన్ చుక్క గంగారెడ్డి,కో చైర్మన్ పెద్దనవేని రాగన్న, ఉపాధ్యాక్షులు సుంకం ప్రశాంత్,కోశాధికారి సిగిరి అంజన్న,నగునూరి నర్సాగౌడ్,నగునూరి వెంకన్న,కళ్లెం హన్మంతు,మసర్తి నర్సయ్య,బోనగిరి రాకేష్,భారతపు సంజీవ్,కొడిమ్యాల రాజన్న, బొడ్డు రవి,కప్పల రాజేంధర్,ఎస్పీ రామకృష్ణస్వామి,అక్కల రాజేష్,మాదాసు రాజేష్,కప్పల పోశన్న,జాబు అశోక్,చింతపండు పోషన్న,దసర్తి మైపాల్,దసర్తి పోషన్న తదితరులున్నారు.

# మిత్రుని కుటుంబానికి అండగా నిలిచిన తోటి క్లాస్‌మెట్స్

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండల కేంద్రంలో తోటి మిత్రుడు కొండ్రగిరి ప్రసాద్ మరణించడంతో తోటి క్లాస్‌మెట్స్ తూడి కార్తీక్, చెరుకు వీరస్వామి, క్యాతం సంతోష్, ఐలి శ్రీనివాస్, మూల రాజిరెడ్డి, వెంకట సంపత్, గోవిందుల కుమారస్వామి, చింతం కిరణ్, రాచర్ల శంకర్, బోడకుంటి కుమార్, సూత్రాల శ్రావణ్, ఆవుల శ్రీధర్, దాసరి కోటి బొంగోని రమేష్, జక్కుల సతీష్, బండారి సది, దొబిల సాగర్, మంద నరేష్, ముంజుల మధు, దేవరకొండ సతీష్, ఈర్ల రాజ్ కుమార్, బత్తుల సతీష్, బోడకుంటి సతీష్‌లు వారి కుటుంబానికి 15వేల ఆర్థిక సహాయంను అందజేసి వారి సహృదయతను చాటుకున్నారు. కాగా కుటుంబ సభ్యులు తోటి స్నేహితులకు అభినందనలు తెలిపారు.

# విజ్ఞానాన్ని పెంచే గ్రంథాలయాలను మరిన్ని పెంచుతాం

### జిల్లా గ్రంథాలయ చైర్మన్ రఘువీర్ సింగ్

ఎలిగేడు,ప్రభాతవార్త :



పుస్తకాల ద్వారా విజ్ఞానాన్ని పెంచుకొని సమాజ పోకడలు తెలుసుకోవడం సులభం అవుతుందని జిల్లా గ్రంథాలయ చైర్మన్ రఘువీర్ సింగ్,సర్పంచ్ గొల్లె కావేరి భూమేష్ అన్నారు. సోమవారం ఎలిగేడు మండలం ధూళికట్ట గ్రామంలో నూతన గ్రంథాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం గ్రంథలయాల అభివృద్ధి కోసం అధిక నిధులు కేటాయిస్తుందని అన్నారు. ధూళికట్ట సర్పంచి గొల్లె కావేరి భూమేష్‌లు ప్రత్యేక చొరవ తీసుకొని గ్రంథాలయానికి సరిపడే పుస్తకాలు వార్తాపత్రికలు అందుబాటులోకి తేవాలని కోరగా వెంటనే స్పందించి ప్రారంభించారన్నారు. గ్రంథాలయంలో పోలీస్ కానిస్టేబుల్ మెటీరియల్ గ్రూప్ వన్ టు మెటీరియల్ వార్తాపత్రికలు అందుబాటులో ఉంటాయని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ నర్నేని సుధాకర్‌రావు,మాజీ సర్పంచ్ పరశురాములుగౌడ్,శ్రీనివాసరావు,ఓదెలు పాల్గొన్నారు.

# పరిశుభ్రత,పారిశుద్ధ్యం లోపంతో విజృంభించిన విష జ్వరాలు

జూలపల్లి,ప్రభాతవార్త :

పారిశుద్ధ్య లోపం,ఈ మేరకు సోమవారం రోజున జూలపల్లి మండలం పెద్దాపురం గ్రామంలో ఆరవవార్డు సభ్యులు జెల్లా మమత కనకరాజు సమాచారం మేరకు ఆరవవార్డుకు పారిశుద్ధ్యం లోపంతో బ్లీచింగ్ పౌడర్,శానిటైజేషన్ వంటి పరిశుభ్రత పనులను చేయకపోవడమే వల్ల వీధులలో గడ్డి అధికంగా పెరిగి దోమలు విపరీతంగా తయారవుతున్నాయి. వీధుల్లో నీటి నిల్వాలు ఉండడంవల్ల దోమలు విజృంభించి వాటి ద్వారా విష జ్వరాలు ప్రబలుతున్నాయని వార్డు మహిళలు సర్పంచ్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. అదేవిధంగా ఆరవ వార్డుకు మరుగుదొడ్ల సౌకర్యలు కల్పించినప్పటికీ,వాటిపా ఎలాంటి బిల్లులు రాలేదని గ్రామ సర్పంచిని అడగగా ఎంపీడీవో కార్యాలయానికి పంపించారు. అక్కడ వెళ్లి విషయాన్ని తెలుసుకోగా పెద్దాపూర్ గ్రామానికి 100 శాతం పూర్తి అయినవి ఇకపై ఎలాంటి బిల్లులు రావని సమాధానం ఇచ్చిన ఎంపీడీవో వేణుగోపాలరావు.

## రాజన్న సిరిసిల్ల వార్త

# నిరుపేదలకు అండగా సీఎంఆర్ఎఫ్

వీర్నపల్లి, ప్రభాతవార్తః



నిరుపేదలకు అండగా సీఎంఆర్ఎఫ్ నిలుస్తుందని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు మాచర్ల హరీష్‌పటేల్ అన్నారు. వీర్నపల్లి మండలం కంచర్లలో లబ్ధిదారులకు మంజూరైన చెక్కులను సోమవారం పంపిణీ చేశారు. అన్ని వర్గాల సంక్షేమానికి బీఆర్ఎస్ కృషి చేస్తుందన్నారు. రాష్ట్ర అభివృద్ధి సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు లింబాద్రి, ఎల్లయ్య, రాజు, పర్శరాములు, ఎల్లయ్య, సురేష్, రాములు, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# కారుణ్య నియామకాల పత్రాలు అందజేత

రామగిరి-ప్రభాతవార్త



ఆర్జీ3 ఏరియాలో విధులు నిర్వహిస్తూ వివిధ అనారోగ్య కారణాల వల్ల మెడికల్ ఇన్వ్యాలిడేషన్ అయిన,వివిధ కారణాల వలన మృతి చెందిన ఉద్యోగుల డిపెండెంట్ లకు 9 మందికి కారుణ్య నియామకాల ఉత్తర్వులను సోమవారం జిఎం కార్యాలయంలో ఆర్జీ3 జిఎం ఎస్.సుధాకర్ రావు అందజేశారు.ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ సింగరేణిలో ఉద్యోగం రావడం ఒక వరం లాంటిదని,చెడు అలవాట్లకు బానిసై ఉద్యోగానికి గైర్హాజరు కావద్దని,పని ప్రదేశంలో ఎల్లప్పుడూ రక్షణతో అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలని,అందరూ కూడా మంచిగా చదువుకున్నవారు ఉన్నారని మీకంటే సీనియర్ ఉద్యోగుల దగ్గర క్రమశిక్షణతో పని నేర్చుకోని,కలిసి కట్టుగా పనిచేసి మున్ముందు మంచి పదోన్నతులు సాధించి మీరు,మీ కుటుంబంతో పాటు సంస్థ అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు.ఈ అధికారులు,ఉద్యోగులు పాల్గొన్నారు.

# బుడిగ జంగాల కులస్తులను పట్టించుకోని తెలంగాణ ప్రభుత్వం

### -మొలుమూరి శ్రీనివాస్

రామగిరి-ప్రభాతవార్త




రామగిరి మండలం భారతీయ జనతా పార్టీ ఆద్వర్యంలో బుడిగ జంగాల కులస్తులను తీసుకోని తమ న్యాయమైన డిమాండ్ల కోసం రామగిరి తాహసీల్దార్ మరియు ఎంపిడీఓ కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మొలుమూరి శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు కేవలం బీఆర్ఎస్ నాయకులకు తప్ప నిజమైన లబ్దిదారులను ఎంపిక చేయడం లేదని,ఇప్పటికే ఎంపిక విషయంలో అనేక ఆరోపణలు ఎదురవుతున్నాయని ఇప్పటికైనా సరైన లబ్దిదారులు బుడిగ జంగా కులస్తులకు దళితబంధు,గృహలక్ష్మి పథకాలు ఇవ్వాలని వినతి పత్రం ఇవ్వడం జరిగిందని అన్నారు.లేనిపక్షంలో భారతీయ జనతా పార్టీ ఆద్వర్యంలో కలెక్టరేట్ ఆఫీస్ ముందు ధర్నా కార్యక్రమం చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# మోగిన నగారా

**-అమలులోకి వచ్చిన ఎన్నికల కోడ్**
**-అప్రమత్తమైన అధికారులు**
**-నిలిచిపోయిన ప్రభుత్వ అధికారిక కార్యక్రమాలు**
**-పచారాలకు సిద్ధమవుతున్న రాజకీయ పార్టీలు**
**వ్యూహ రచనలో రాజకీయ నాయకులు**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :







తెలంగాణలో 2023 అసెంబ్లీ ఎన్నికలకు నోటిఫికేషన్ ఎప్పుడు వస్తుందా అని చూస్తున్న సమయంలో ఎన్నికల కమీషన్ సోమవారం ఎన్నికల నోటిఫికేషన్ షెడ్యూల్ విడుదల చేసింది. దీంతో రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో ప్రభుత్వ అధికారిక కార్యక్రమాలు నిలిచిపోయాయి. అధికారులు అప్రమత్తం కాగా ప్రధాన రాజకీయ పార్టీల నాయకులు వ్యూహ రచనలో పడడంతో పాటు రాజకీయ పార్టీలు ప్రచారాలకు సిద్ధం అవుతున్నారు. ప్రధాన రాజకీయ పార్టీలైన కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ మధ్యనే తీవ్ర పోటి ఉండే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. కాగా బిఆర్ఎస్ పార్టీ మాత్రం రాష్ట్రంలో అభ్యర్థులను ప్రకటించగా ఇప్పటికీ కాంగ్రెస్, బిజెపి పార్టీలు అభ్యర్థులను ప్రకటించలేదు. ఎన్నికల కమీషన్ ఎన్నికల నోటిఫికేషన్ 3 రోజుల తరువాత జారీచేస్తాది కావచ్చని అన్ని రాజకీయ పార్టీలు అనుకోనే లోపే ఎన్నికల కమీషన్ సోమవారమే ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేయడంతో రాజకీయ పార్టీలలో అలజడి మొదలైంది. దీంతో ఆయా రాజకీయ పార్టీలు గెలుపు గుర్రాల అభ్యర్థులకై తీవ్ర అన్వేషణ మొదలు పెట్టినట్లు సమాచారం. కాగా ఎన్నికల కమీషన్ ఎన్నికల నిర్వహణకై నోటిఫికేషన్ జారీ చేసింది. అందులో గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసిన తేది 3 నవంబర్ 2023 శుక్రవారం, నామినేషన్ వేయడానికి చివరి తేది 10, నవంబర్ 2023 శుక్రవారం , నామినేషన్లు పరిశీలన తేది, 13 నవంబర్ 2023 సోమవారం, అభ్యర్థులు నామినేషన్లు ఉపసంహరణకు చివరి తేది, 15 నవంబర్ 2023 బుదవారం, పోలింగ్ తేది,30 నవంబర్ 2023, గురువారం, కౌటింగ్ తేది, 3 డిసెంబర్, 2023, ఆదివారం, ఎన్నికల ప్రక్రియ పూర్తి తేది 5 డిసెంబర్ 2023 మంగళవారంతో ఎన్నికల పక్రియ పూర్తి అవుతుంది. కాగా జగిత్యాల జిల్లాలోని మూడు నియోజకవర్గాల లో మొత్తం ఓటర్లు 6, 87,952 మంది ఓటర్లు ఉన్నారు. జగిత్యాల నియోజకవర్గంలో పురుషులు 109300, స్త్రీలు 117315, ఇతరులు 20, మొత్తం 226635, సేవా ఓటర్లు పురుషులు, 40, స్త్రీలు 3,మొత్తం 43, కోరుట్ల నియోజకవర్గంలో పురుషులు 113030, స్త్రీలు 123692, ఇతరులు 4, మొత్తం 236726, సేవా ఓటర్లు పురుషులు 47, స్త్రీలు 0 మొత్తం 47, ధర్మపురి నియోజకవర్గంలో పురుషులు 109963,స్త్రీలు 114622,ఇతరులు 06 మొత్తంగా 224591 సేవా ఓటర్లు పురుషులు 131,స్త్రీలు 0,మొత్తం 131 ఓటర్లు ఉన్నారు.కాగా మొత్తం ఓటర్లు 687952 మంది ఉన్నారు.కాగా ఓటర్ల జాబితా పూర్తి కావడం,ఎన్నికల నోటిఫికేషన్ రావడంతో అధికారులు ఎన్నికల నిర్వహణలో నిమగ్నం కాగా రాజకీయ ప్రధాన పార్టీలైన బిఆర్ఎస్, కాంగ్రెస్,బిజెపిలతో పాటు ఇతర పార్టీలు వారివారి అసెంబ్లీ స్థానాలలో పోటీ చేయడానికి గెలుపు గుర్రాలను అన్వేషించడంతోపాటు ప్రచారాలు చేయడానికి ఎత్తుకుపై ఎత్తుతో వ్యూహ రచనలు చేస్తున్నారు.కాగా బుధవారం నుండి ప్రధాన ప్రధాన రాజకీయపార్టీలు ఎన్నికల ప్రచార హడావిడిలో నిమగ్నమై వారి వారి గెలుపే ధ్యేయంగా ప్రచారానికి సిద్ధం అవుతున్నారు.

# పెద్దాపూర్ గ్రామంలో ఇంటింటా ప్రచారం చేసిన ఎమ్మెల్యే దాసరి

జూలపల్లి,ప్రభాతవార్త :



అధికారంలో ఉన్నప్పుడు నియోజకవర్గ అభివృద్ధి చేయని దద్దమ్మలు ఓట్ల కోసం వచ్చినప్పుడు నిలదీయాలి,ఈ మేరకు సోమవారం జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహించి ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను వివరించడంతో పాటు గ్రామంలో జరిగిన అభివృద్ధిని తెలియజేశారు. అనంతరం మాట్లాడుతూ గత పాలకులు నియోజకవర్గ అభివృద్ధిని పట్టించుకోలేదన్నారు.ఏం ముఖం పెట్టాకొని ఓట్లు అడుగుతారన్నారు. కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో సీఎం కేసీఆర్ నిరుపేదల సంక్షేమం కోసం దేశంలో ఎక్కడాలేని సంక్షేమ పథకాలను రాష్ట్రంలో అమలుచేస్తున్నారు. ాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు 200 రూపాయల పింఛన్ ఇస్తే ముఖ్యమంత్రి కేసీఆర్ రెండు వేలకు పెంచారన్నారు. దివ్యాంగుల పెన్షన్ 4 వేలకు పెంచామని,కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఎక్కడ వెయ్యికి మించి పింఛన్ ఇవ్వడం లేదని,అధికారం కోసం దొంగ హామీలు ఇస్తున్నరన్నారు. ఆరు గ్యారెంటీలు 60 గ్యారంటీలు అని చెప్పినా ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్‌సింగ్,ఎంపీపీ కూసుకుంట్ల రమాదేవి, గౌరవ మండలాధ్యక్షుడు కంది చొక్కారెడ్డి,వైస్ ఎంపీపీ మొగురం రమేష్,రైతు సమితి మండల కో ఆర్డినేటర్ విసారపు వెంకటేశం,మండల అనుబంధ సంఘాల అధ్యక్షులు తమ్ముడవేణి మల్లేశం,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు సంకెళ్ల లక్ష్మీనరసయ్య,తొగరు శ్రీనివాస్,సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు నర్సింగ్‌యాదవ్,6 వార్డ్ సభ్యులు జెల్లా కనకయ్య,మాజీ సర్పంచ్ సత్యసాగర్,తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ పాలనలోనే పల్లెలు అభివృద్ధి

మానకొండూర్, ప్రభాతవార్త :

**-అశీర్వదించండి మరింత అభివృద్ధి చేస్తా**
**-ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్**



ముఖ్యమంత్రి కేసీఆర్ పానలోనే పల్లెలు ఎంతో అభివృద్ధి చెందాయని రాష్ట్ర సాంస్కృతిక సారధిచైర్మన్ మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని అన్నారం గ్రామంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్, సుడా చైర్మన్ జివి.రామకృష్ణారావుతో కలిసి పాల్గొన్నారు. అన్నారం గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ కార్యాలయ భవనం, వారసంత సముదాయం, యాదవ సంఘం మినీ ఫంక్షన్‌హాల్, పద్మశాలి సంఘ భవనం, సీసీరోడ్లు పలు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లా డుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి గృహలక్ష్మీ పథకం ద్వారా ఇండ్ల నిర్మాణానికి రూ.3లక్షలు మంజూరు చేస్తామన్నారు. అలాగే దళితబంధు, బీసీబంధు ప్రతిఇంటికి అందజేస్తా మని హామీ ఇచ్చారు. మరొక్కసారి బిఆర్ఎస్ పార్టీని ఆదరించి ఎమ్మెల్యేగా గెలిపిస్తే. మరింత అభివృద్ధిచేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం గృహలక్ష్మి పథకం ద్వారా మంజూరైన ప్రొసిడింగ్ పత్రాలను ఎమ్మెల్యే రసమయి, జివిఆర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ తాళ్లపల్లి శేఖర్‌గౌడ్, సర్పంచ్ బోట్ల కిషన్, రోడ్డ పృథ్వీరాజ్, మగ్గి కొండయ్య, ఎంపీటీసీ రాజనర్సు, బిఆర్ఎస్ మండల నాయకులు పురం అనిల్, కడారి ప్రభాకర్, పడకంటి వీరేశం, పప్పు మల్లేశం, రొడ్డ మహేందర్, పప్పు సమ్మయ్య, రాయికంటి కిరణ్, దండబోయిన శేఖర్, గుర్రం కిరణ్, శ్యాంసోన్, యాదవసంఘం అధ్యక్షుడు అట్ల గట్టయ్య, పోతర్ల అంజయ్య, రామగిరి సారయ్య, రామస్వామి, సీఏ భాగ్య, గ్రామమహిళలు, బిఆర్ఎస్ నాయకులు, యువకులు పాల్గొన్నారు.

# ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా చూడాలి

## - రామగుండం పోలీస్ కమీషనర్ రెమా రాజేశ్వరీ

గోదావరిఖని, ప్రభాతవార్త.



రానున్న అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా చూడాలి రామగుండం పోలీస్‌కమీషనర్ రెమా రాజేశ్వరీ సూచించారు. రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధి పెద్దపల్లి జోన్ డిసిపి వైభవ్ గైక్వాడ్, మంచిర్యాల డిసిపి సుధీర్ కేకన్, పోలీసు అధికారులతో సిపి రెమా రాజేశ్వరీ



సోమవారం నేర సమీక్ష సమావేశాన్ని పోలీస్ కమీషనర్ కార్యాలయం నిర్వహించారు. రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో గత రెండు నెలలో పంక్షనల్ వర్టికల్స్‌లోప్రతిభ కనబరిచిన 02 ఇన్‌స్పెక్టర్స్, 15 ఎస్ఐలు, 10 ఎఎస్ఐలు, 27 హెడ్ కానిస్టేబుల్స్, 76 కానిస్టేబుల్స్‌కు రికార్డు మేళా నిర్వహించి, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సమావేశంలో యుఐ కేసులు, గ్రేవ్ యుఐ లాంగ్ పెండింగ్ కేసుల పరిష్కారంపై, ఎస్సీ, ఎస్టీ యుఐ కేసులు, విమెన్ ఎగైనెస్ట్ కేసులు, పొక్సో కేసుల పరిష్కారం, కన్విక్షన్‌పై సమీక్షించారు. ఎన్‌డిపిఎస్ యాక్ట్ కేసులు, ఎన్‌హెచ్‌ఆర్‌సి, ఎస్‌హెచ్‌ఆర్‌సి, మహిళా కమీషన్‌కు సంబంధించిన అప్పీల్ ఫిటిషన్ పెండింగ్‌పై సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అండర్ ఇన్వెస్టిగేషన్‌లో ఉన్న కేసులను త్వరగా డిస్పోజల్ చేయాలని అన్నారు. పొక్సో, ఎస్సీ, ఎస్టీ గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో చార్జ్ షీట్ దాఖలు చేయాలని అన్నారు. ప్రతీ కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండటంతోపాటు పూర్తి పారదర్శకంగా కేసును ఇన్వెస్టిగేషన్ చేయాలని అన్నారు. అదేవిధంగా రాబోయే ఎన్నికల సందర్భంగా పోలీసు అధికారులు అందరూ ఎన్నికల సంఘం నియంత్రణలో, పర్యవేక్షణ, క్రమశిక్షణకు లోబడి పని చేయాలని సూచించారు. ఎన్నికల నియమావళిపై అధికారులు, సిబ్బందికి అవగాహన అవసరం తెలిపారు. ఈ సమావేశంలో అడిషనల్ డిసిపి ఎఆర్ రియాజ్ హుల్ హక్, గోదావరిఖని ఎసిపి తులా శ్రీనివాస రావు, పెద్దపల్లి ఎసిపి ఎడ్ల మహేష్, మంచిర్యాల ఎసిపి తిరుపతి రెడ్డి, జైపూర్ ఎసిపి మోహన్, బెల్లంపల్లి ఎసిపి సదయ్య, స్పెషల్ బ్రాంచి టాస్క్‌ఫోర్స్ ఎస్‌బి ఎసిపి మల్లారెడ్డి, ట్రాఫిక్ ఎసిపి నర్సింహులు, సైబర్ క్రైమ్ ఎసిపి రాజేష్, ఈవో నాగమణి, ఎఆర్ ఎసిపిలు సుందర్ రావు, మల్లికార్జున్, ఇన్‌స్పెక్టర్లు, సిఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు, సిపివో సిబ్బంది పాల్గొన్నారు.

# లక్ష్మీరాజం హత్య కేసులో 9గురిపై పిడి యాక్ట్ అమలు

**-నిందితులకు కరీంనగర్ జైల్లో పీడీ ఉత్తర్వులు అందజేత**
**-శాంతిభద్రత, సామాజిక శాంతికి భంగం కలిగించే వారిపై పిడి యాక్ట్ అమలు చేస్తాం : ఎస్పీ ఎగ్గడి భాస్కర్**

కోరుట్ల, ప్రభాతవార్త

ఆగస్టు 8వ తేదిన పట్టణానికి చెందిన 9వ వార్డు కౌన్సిలర్ పోగుల ఉమారాణి భర్త పోగుల లక్ష్మీరాజంను హత్య చేసిన కేసులో 9మంది నిందితులు విత్తనాల నాగరాజు, విత్తనాల తిరుపతి, కాసుల వంశీప్రసాద్, పిల్లి సత్యనారాయణ, గుడ్ల విశాల్, కాసుల మధుమోహన్, మర్త నరసింహ, మారుపాక ప్రభాస్, శ్రీరాముల దీపక్‌లపై పిడి యాక్ట్ నమోదు చేసి, పిడి యాక్ట్ నమోదు చేసిన ఉత్తర్వుల కాపీని నిందితులకు కరీంనగర్ జైల్లో అందజేసి వారిని చర్లపల్లి జైలుకు తరలించినట్లు జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగస్టు 8వ తేదిన స్థానిక కార్గిల్ చౌరస్తాకి ఎదురుగా ఉన్న శంకర్ టీస్టాల్ నందు ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు ముఖానికి మాస్క్ ధరించి లక్ష్మీరాజంపై దాడి చేసి పారిపోయారు. ఉమారాణి ఫిర్యాదు మేరకు 9మంది నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించామన్నారు. ఈ 9మందిపై పిడి యాక్ట్ నమోదు చేశామన్నారు. నియంత్రణ చట్టం 1986, తెలంగాణ నియంత్రణ చట్ట ప్రకారం నేరాలకు పాల్పడే నేరస్తుని నిర్ధారించి, నేరస్తుల బారి నుండి ప్రజలను రక్షించాలన్న ఉద్దేశ్యంతో జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల మేరకు పిడి యాక్ట్ పెట్టామన్నారు. సాధారణ ప్రజల మనుసుల్లో భయాందోళనలు సృష్టిస్తూ శాంతిభ్రదలకు విగాధం కలిగిస్తూ ప్రజా జీవనంపై ప్రతికూల ప్రభావం కలిగిస్తూ శాంతిభద్రతలకు, సామాజిక శాంతికి భంగం కలిగిస్తున్నారు. ఇట్టి నిందితులపై గతంలో కేసులు నమోదు కావడం జరిగిందని, భవిష్యత్తులో ఇంకా ఎవరైనా ప్రజలను భయబ్రాంతులకు గురి చేసిన వారిపై పిడి యాక్ట్ అమలు చేస్తామని జిల్లా ఎసీ ్ప భాస్కర్ హెచ్చరించారు.

# కాంగ్రెస్ పాలనలోనే అభివృద్ధి

-ఇచ్చిన మాట తప్పని పార్టీ కాంగ్రెస్ మాత్రమే
-అన్ని వర్గాల సంక్షేమం కోసం ఆరు కాంగ్రెస్ గ్యారంటీ పథకాలు
-కాంగ్రెస్‌కు పట్టం కట్టండి-ఆరు పథకాలు అందుకోండి
-కళ్యాణలక్ష్మితో పాటు వధువుకు తులం బంగారం ఇస్తాం
-2వ వార్డులో కాంగ్రెస్ ప్రచారంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి





జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

కాంగ్రెస్ పాలనలోనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని,ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండే పార్టీ కాంగ్రెస్ మాత్రమేనని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పేర్కొన్నారు.జగిత్యాల పట్టణంలోని 2వ వార్డులో సోమవారం పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి కాంగ్రెస్ శ్రేణులతో కలిసి కాంగ్రెస్ ఆరు గ్యారంటీలపై ప్రచారం నిర్వహించారు.ఇంటింటికి తిరిగి కాంగ్రెస్‌కు ఓటు వేయాలని అభ్యర్థించారు. కాంగ్రెస్ జెండాలు పట్టుకొని,కార్యకర్తలు, నాయకులు ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు.తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియాగాంధీ రుణం తీర్చుకునేందుకు కాంగ్రెస్‌కుఓటు వేయాలని అన్నారు. ఒక్కసారి అవకాశం ఇవ్వండి,అన్ని వర్గా ల సంక్షేమం కోసం కృషి చేస్తామని అన్నా రు.మహాలక్ష్మి పథకం కింద ప్రతి మహిళకు ప్రతినెలా రూ.2500, సిలిండర్ ధర రూ.500,మహిళలకు ఆర్టీసి బస్సులో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని అన్నారు.రైతు భరోసా పథకంలో భాగంగా రైతులకు రెండు లక్షల వరకు రుణమాఫీతో పాటు ప్రతి ఏటా రైతులు కౌలు రైతులకు రైతుబంధు పథకం కింద రూ.15000 అందిస్తామని,వ్యవసాయ కూలీలకు రూ.12 వేలు,వరిధాన్యం మద్దతు ధరపై అదనంగా క్వింటాళుకు రూ.500 బోనస్ కల్పిస్తామని అన్నారు. చేయూత పథకం కింద పెన్షన్ రూ.4000 అందిస్తామని,రాజీవ్ ఆరోగ్య శ్రీ భీమా కింద రూ.10 లక్షల ఉచిత వైద్య సౌకర్యం అందిస్తామని అన్నారు. గృహజ్యోతి పథకంలో భాగంగా ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సౌకర్యం కల్పిస్తామని,ఇల్లులేని నిరుపేదలందరికీ ఇంటి స్థలంతో పాటు ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు,తెలంగాణ ఉద్యమకారులకు 250 చదవరపు గజాల ఇంటి స్థలం ఇస్తామని అన్నారు.తెలంగాణ వచ్చిన తర్వాత ఉద్యోగాలు వస్తాయని భావిస్తే కనీసం ఖాళీలు కూడా భర్తీచేయడం లేదని,పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఉద్యోగాలు అంగట్లో సరుకులుఅయ్యాయని అన్నారు.ఒక్కసారి కూడా డిఎస్సీ నిర్వహించలేదని అన్నారు.నిరుద్యోగ భృతి ఇవ్వడం లేదని,ఉద్యమ ఆకాంక్షలు నిర్వీర్యం చేసిన సిఎం కెసిఆర్‌కు ఓటు అడిగే నైతిక హక్కు లేదని అన్నారు.కాంగ్రెస్‌కు ఒకసారి అవకాశం కల్పించాలని,కళ్యాణలక్ష్మితో పాటు అండగా వధువుకు తులం బంగారం పెడతామని అన్నారు.నాలుగు దశాబ్దాలుగా ఈ ప్రాంతం అభివృద్ధికి కృషి చేసినామని అన్నారు. ఆదరించండి ఒక్కసారి అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేస్తా అని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ఇంటింటికి తిరిగి ఓట్లు అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు సీనియర్ నాయకులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆహ్వానిస్తున్నారు

- అవినీతి బిఆర్ఎస్ పార్టీకి గుణపాఠం చెబుతారు
- ప్రజాదీవెన యాత్రలో
కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్

గోదావరిఖని, ప్రభాతవార్త.





రాష్ట్రంలో ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆహ్వానిస్తున్నారని రామగుండం నియోజక వర్గ ఇన్‌ఛార్జి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ అన్నారు. సోమవారంఉదయం గోదావరిఖని పట్టణంలోని విఠల్ నగర్ ఏరియా నుంచి నాల్గవరోజు ప్రజాదీవెన యాత్రలో పాల్గొన్న ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. గడిచిన నాలుగు రోజులుగా రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఏరియాలో ఇప్పటి వరకు 12 డివిజన్‌లలోని ప్రజలు కలిశామని, ఎక్కడికెళ్లిన ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని తెలిపారు. ప్రజల ఆకాంక్ష చూస్తుంటే రాష్ట్రంలో తిరిగి ఇందిరమ్మ రాజ్యం కావాలని కోరుకుంటున్నారని ఆయన అన్నారు. సోమవారం నాడు 4వ రోజు ప్రజా దీవెన యాత్ర సోమవారం ఉదయం విఠల్ నగర్ 13వ డివిజన్ మాజీ కార్పొరేటర్ చుక్కల శ్రీనివాస్, కొత్త రవి, కుకంట్ల శ్రీనివాస్, కుకంట్ల రాము కుమార్, ఆటో యూనియన్ ప్రెసిడెంట్ సుర మోహన్, మహిళా నాయకురాలు శోభా, రాణి, మానసా, స్వరూప, చిన్నల మల్లయ్య, రాయమల్లు ఆధ్వర్యంలో ప్రారంభమై విజయవంతంగా బ్రహ్మాండంగా కొనసాగుతుంది. ఈ డివిజన్‌కు సంబంధించిన ప్రజలు స్వచ్ఛందంగా నేను చేస్తున్న పాదయాత్రలో పాల్గొంటూ నాకు మద్ధతుగా నడుస్తున్న సందర్భంగా చూస్తూ వున్నామని, సోనియా గాంధీ ప్రకటించిన 6 గ్యారెంటీల కార్డుల గురించి ఇక్కడి ప్రజల్లో మంచి స్పందనకు వ్యాక పరుస్తున్నారని మక్కాన్‌సింగ్ అన్నారు. ఈ ప్రాంత సమస్యల కోసం పని చేస్తున్న మీకు కాంగ్రెస్ పార్టీకి అండగా మేము మీతో ఉంటామని మాట ఇస్తున్న విఠల్ నగర్ 13వ డివిజన్ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి హామీ ఇచ్చారు. 13వ డివిజన్ అక్కలు, అన్నలు, తమ్ముళ్లు చెబుతావున్నారు మేము గతంలో మాయ మాటలు విని మోసపోయినం ఇప్పుడు బిఆర్ఎస్‌కు తగిన బుద్ధి చబెతామని విఠల్ నగర్ 13వ డివిజన్ ప్రజలు తాను చేస్తున్న ప్రజా దీవెన యాత్రకు స్వచ్ఛందంగా వచ్చి నన్ను దీవిస్తున్నారని అన్నారు. రామగుండంలో ఈ దుర్మార్గమపు పాలనను తరిమి కొట్టాలని, మేము నమ్మి మోసం పోయినం మళ్లీ మోసపోవడానికి తాము సిద్ధంగా లేమని, ఈ సారి రాజ్‌ఠాకూర్‌కే మా ఓటు అని, విఠల్ నగర్ 13 డివిజన్‌ప్రజలు మక్కాన్‌సింగ్‌కు తెలిపారు. డిసిపి అధ్యక్షులు రామగుండం నియోజక వర్గ ఇన్‌ఛార్జి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ యాత్రలో భాగంగా విఠల్ నగర్ 13వ డివిజన్‌లో మొదలైన పాదయాత్ర ప్రజల దీవెనలతో, ప్రజలందరితో మమేకమవుతూ బిఆర్ఎస్ పాలన పట్ల వారు చేస్తున్న అన్యాయాలను, దురాగతాలను, మోసాలను నయ వంచనను జనాలను పెడుతున్న ఇబ్బందులను ఎండకట్టుకుంటూ ప్రజల్లో చైతన్యం కలిగిస్తూ కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవాలని, త్వరలో జరుగబోయే ఎన్నికల్లో ఒక అవకాశం ఇవ్వాలని, అభివృద్ధి చేసి చూపిస్తామని ప్రజలందరినీ అప్యాయంగా పలకరిస్తూ సాగుతున్న ఈ పాదయాత్రకు ప్రతీ ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు రావాలని, కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని, చేతి గుర్తుపై ఓటు వేసి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌ను గెలిపించాలని, ముందుకు సాగుతున్న ప్రజా దీవెన యాత్రలో ప్రజలు అధిక సంఖ్యలో స్వచ్ఛందంగా పాల్గొంటున్నారు. ఈ మేరకు రామగుండం కార్పొరేషన్ పరిధిలోని పలు డివిజన్లలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ చేపట్టిన 6 సంక్షేమ పథకాలను వివరిస్తూ ముందుకు కొనసాగారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, వివిధ డివిజన్ల అధ్యక్షులు, ఎస్సీ, బిసి సెల్, మహిళా, మైనారిటీ, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులున్నారు.

# ఓదెల మల్లన్న ఆలయాన్ని అభివృద్ధి చేస్తాం

- చైర్మన్ మల్లేశం
- ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారం

ఓదెల, ప్రభాత వార్త:



పెద్దపల్లి జిల్లాలోనే అతిపెద్ద శైవ క్షేత్రమైన ఓదెల శ్రీ భ్రమరాంబిక సమేత మల్లిఖార్జున స్వామి ఆలయ చైర్మన్ ధర్మకర్తలుగా రెండవసారి ఏకగ్రీవంగా నియమితులైన చైర్మన్ మేకల మల్లేష్ యాదవ్ ధర్మకర్తలుగా కనికి రెడ్డి సతీష్, ఆరెల్లి మొండయ్య, బత్తుల రమేష్, దాసరి రాజన్న, మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్, చింతం వెంకటస్వామి, కర్రె కుమార్ స్వామి, పరిపాటి నరేందర్ రెడ్డి, రౌతు స్వర్ణలత, నూతనంగా ఎన్నికైన రాపర్తి మల్లేష్, చింత మొగిళి, గంప కిషోర్, కో ఆప్షన్ సభ్యులుగా ప్రధాన అర్చకులు డి. వీరభద్రయ్య లను పెద్దపల్లి దేవాదాయ ధర్మాదాయ శాఖ ఇన్స్పెక్టర్ సుజాత రెడ్డి ఆలయ ప్రాంగణంలో ప్రమాణ స్వీకారం చేయించారు. అలాగే పాలకవర్గం సభ్యులకు సన్మానాలు చేశారు. ఈ సందర్భంగా నూతన చైర్మన్ మేకల మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ.... రెండసారి ఆలయ చైర్మన్‌గా నియమించినందుకు ఎమ్మెల్యే దాసరి మనోహార్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. అదే విధంగా గతంలో మేము చైర్మన్‌గా విధుల్లో పోచమ్మ, వీరభద్రస్వామి ఆలయం ఐమాక్స్ లైట్లు దాతల సహాయంతో నిర్మించామని అన్నారు. భక్తుల సౌకర్యం కోసం దాతల సహాయంతో 5 సూత్రాలతో పాటు జిల్లా శ్రీనివాస్ రెడ్డి సహాయంతో నిర్మించే బిల్డింగ్ వాటి నిర్మాణ కార్యక్రమం జరుగుతుందని, త్వరలోనే వాటికి పై కప్పులు వేస్తామని అదే విధంగా పది కోట్ల రూపాయలతో డిపిఆర్ తయారు చేసి సిఎం కేసీఆర్, దేవాదాయశాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్ళి ఆ నిధులు మంజూరు అయితే దేవాలయం రూపురేఖలే మారిపోతాయని వారన్నారు.అదే విధంగా ఎన్నడు లేని విధంగా మన భ్రమరాంబ మల్లిఖార్జున స్వామి కళ్యాణం గోదావరిఖనిలో ఎంతో వైభవంగా నిర్వహించామని, పెద్దపల్లిలో ఎమ్మెల్యే సహకారంతో దేవుడి కళ్యాణం జరిపించే ఏర్పాట్లు చేస్తామని అన్నారు. భక్తుల సౌకర్యార్థం కోసం 20 లక్షలతో రెండు సులభ్ కాంప్లెక్స్ లు నిర్మిస్తామని అలాగే గెల్లు శ్రీనివాస్ యాదవ్ టూరిజం చైర్మన్ ని కూడా కలుస్తామని, వారికి కొన్ని ప్రతిపాదనలు పెట్టామని దేవుడు దయ వల్ల వారు కనికరిస్తే కృషి చేస్తామని, తిరుమల తిరుపతి దేవస్థానం వారు ఆధ్వర్యంలో ఇక్కడ ఒక మంచి కళ్యాణ మండపం నిర్మాణం చేయడం కోసం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో బి. సదయ్య, మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ ఐరెడ్డి వెంకట్ రెడ్డి, ఎంపిపి కునారపు రేణుకాదేవి, మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, ఎంపిటిసి బోడకుంట లక్ష్మి చిన్నస్వామి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు ఆళ్ళ రాజిరెడ్డి, కాల్వ శ్రీరాంపూర్ జడ్‌పిటిసి వంగల తిరుపతి రెడ్డి, ఎంపిపి నూనె సంపత్, ఆలయ అధికారులు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# వైభవంగా కిసాన్ గ్రామీణ మేళా ప్రారంభోత్సవం

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:



కరీంనగర్‌లోని పద్మనాయక కళ్యాణ మండపం ఆవరణలో కిసాన్ గ్రామీణ మేళా 2023ని వేలాది మంది రైతుల సమక్షంలో మేళా కన్వీనర్ పి.సుగుణాకర్‌రావు, ప్రధానమంత్రి ఎంఎస్‌పీ కమిటీ సభ్యులు, రైతు నాయకులు ప్రారంభించారు. మేళాలో ఏర్పాటు చేసిన 100కు పైగా స్టాల్‌లను సందర్శించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో కిసాన్ జాగరణ్ అధ్యక్షులు పి.సుగుణాకర్‌రావు స్వగతోపన్యసం చేస్తూ.. గతంలో ప్రభుత్వాలు రైతులకు కొత్త విషయాలను తెలుపుటకై వ్యవసాయ ప్రదర్శనలు నిర్వహించే వారిని ప్రభుత్వాలు విస్మరించిన కిసాన్ జాగరణ్ పేరా గత సంవత్సరం నుండి కిసాన్ గ్రామీణ మేళా నిర్వహిసున్తన్నానని, ఈ మేళాలో అనేక కొత్త విషయలపైన రైతులకు అవగాహన కల్పిస్తున్నామని, యంత్రాలు, వస్తువులు తక్కువ ధరలకు అమ్మకాలు చేస్తున్నారని వీటిని సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు ప్రధానమంత్రి ఎంఎస్‌పీ సభ్యులు బినోద్ ఆనంద్, కెవికె శాస్త్రవేఎత్త వెంకటేశ్వరారవు, శాస్త్రవేత్త లక్ష్మి నారాయణ, ఆదర్శ రైతు కూలీలు సత్యనారాయణ రెడ్డి, ఎఫ్‌పిఓ అధ్యక్షులు వెంకట్ రెడ్డి, బీజేపీ నాయకులు ఓదేలు, శంకర్, మల్లేష్ యాదవ్, మహేందర్ రెడ్డి, మారుతి, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# బూటకపు ఎన్నికలను బహిష్కరించండి..

**భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) దండకారణ్య కమిటీ పిలుపు..**

**జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:**

రాష్ట్రంలో కొద్ది రోజుల్లో జరుగనున్న ఎన్నికలను బహిష్కరించాలంటూ కొమురం భీం డివిజన్ కమిటీ భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు పార్టీ) సోమవారం ఒక ప్రకటన జారీ చేసింది. బూటకపు ఎన్నికలతో బడుగు, బలహీన వర్గాల అనగారిన ప్రజలకు ఒరిగేది ఏం లేదంటూ లేఖలో వ్యాఖ్యానించింది. రాష్ట్రంలో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల మధ్య ప్రత్యేక్ష పోరు జరిగే అవకాశాలు ఉన్నట్టు కనిపిస్తున్నప్పటికి సంస్థ గత నిర్మాణ బలం లేకపోవడంతో బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు అంతర్గత పొత్తు కొనసాగిస్తున్నదని, మావోయిస్టు నేతలు తమ లేఖలో పేర్కొన్నారు. బిఆర్ఎస్ పార్టీకి మద్దతు అవసరమని భావించే బిజెపితో చేతులు కలిపిందని ప్రజలు ఈ విషయాన్ని గ్రహించాలని, ఓట్ల కోసం వచ్చే రాజకీయ పార్టీలను తన్ని తరిమివేయాలని మావోయిస్టులు తమ లేఖలో పిలుపునిచ్చింది. అభివృద్ధి నిరోధక పార్టీలైన భారతీయ జనతా పార్టీ, భారత రాష్ట్ర సమితి పార్టీలను ప్రజలు తన్ని, తరిమివేసి కాంగ్రెస్ పార్టీతో పాటు ఓట్ల కోసం వచ్చే ఇతర పార్టీలను నిలదీయాలని మావోయిస్టు పార్టీ తమ లేఖలో ప్రజలను అభ్యర్థించింది. బూర్జువా ప్రభుత్వంలో మరో బూర్జువా పార్టీని అధికారంలోకి తీసుకరావడమే పార్లమెంటరి ప్రజాస్వామ్యమని, ఇది ప్రత్యామ్నాయ రాజకీయ అధికారం అసలే కాదని, మావోయిస్టు పార్టీ తమ లేఖలో స్పష్టం చేసింది. స్వాతంత్ర్యం, సమానత్వం, శాంతి, సౌభ్రాతృత్వం, శ్రమ సూత్రాలపై ఆధారపడి నూతన సమాజం ఏర్పడవల్సిన అవసరం ఉందని, మావోయిస్టు పార్టీ లేఖలో అభిప్రాయ పడింది. ఇందుకోసం అన్ని ప్రగతిశీల సామాజిక శక్తిల సహకారంతో కార్మిక వర్గం సాధించవల్సిన అవసరం ఉందని మావోయిస్టు లేఖలో పేర్కొన్నారు. బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు ఫాసిస్టు విధానాలు అవలంబిస్తున్నాయని మావోయిస్టులు ఆరోపించారు. బిఆర్ఎస్ పార్టీ గత 10సంవత్సరాలుగా తెలంగాణ ప్రజలను అనేక విధాలుగా మోసగించిందని, ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయలేదని, ఎన్నికలు రాగానే, రైతుబంధు, దళితబంధు, బిసి, గిరిజన బంధు ప్రజలను మాయచేస్తుందని మావోయిస్టులు లేఖలో తీవ్రంగా దుయ్యబట్టారు. భూమిలేని దళితులకు మూడు ఎకరాల భూమి ఇస్తామని, ఆదివాసి చట్టాలను అమలుచేస్తామని, ఆదివాసిలకు భూములకు పట్టాలు ఇస్తామని బిఆర్ఎస్ మోసం చేసిందన్నారు. రాష్ట్రంలో కౌలు రైతులను పట్టించుకున్న పాపాన పోలేదని, కూలీల సమస్యలు ప్రభుత్వానికి పట్టవని, సరైన విత్తనాలు, ఎరువులు, ఇవ్వలేదని, ధరణి పోర్టల్ ద్వారా రైతుల భూములకు బిఆర్ఎస్ నాయకుల భూములకు ఆక్రమణలకు అవకాశాలు కల్పించారని, మావోయిస్టులు దుయ్యబట్టారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసి ప్రైవేటీకరణ చేయాలని పథకం పన్నారని, సింగరేణి, ప్రైవేట్ కార్పోరేట్ కంపెనీలకు దారదత్తం చేస్తున్నారని, విద్యార్థులకు, నిరుద్యోగులకు ఎలాంటి ఉద్యోగ, ఉపాధి కల్పించకపోగా, గ్రూప్-1 పరీక్షను అనేక సార్లు రద్దు చేస్తూ, వారి జీవితాలతో ఆడుకుంటున్నారని మావోయిస్టులు తమ లేఖలో పేర్కొన్నారు. దేశంలో మోడి నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం తొమ్మిదిన్నర సంవత్సరాలు అధికారంలో ఉండి, దేశంలో పెను ప్రమాదంలోకి నెట్టిందని, బ్రాహ్మణీయ హిందూత్వ మతోన్మాదం, భారత ప్రజల ప్రధాన శత్రువుగా మారిందని, కార్మిక వర్గం, రైతాంగం, మేధావి వర్గాలలో విప్లవ శక్తులపై భయంకర కక్షసాధింపు చర్యలు కొనసాగిస్తున్నదని మావోయిస్టులు తన లేఖలో తెలిపారు. ఓట్ల కోసం వచ్చే నాయకులను ప్రజలు నిలదీయాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు పార్టీ) దండకారణ్య పార్టీ తమ లేఖలో పిలుపునిచ్చింది.

## డిటిఎఫ్ రాష్ట్ర విద్య, వైజ్ఞానిక మహా సభలను విజయవంతం చేయండి..

**జమ్మికుంట, ప్రభాత వార్త:**

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కోరపల్లిలో డెమోక్రటిక్ టిచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర విద్య, వైజ్ఞానిక మహా సభల గోడపత్రిక డిటిఎఫ్ కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షుడు ఆవాల నరహరి ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ ఏర్పడి 25 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా మహబూబ్ నగర్ లో అక్టోబర్ 15,16,17 తేదిలలో మూడు రోజుల పాటు రాష్ట్ర విద్య, వైజ్ఞానిక మహాసభలు నిర్వహిస్తు న్నామని ఉపాధ్యాయులు, విద్యాభిమానులు, ప్రజాస్వామిక వాదులు, సమాజ హితం కోరేవారు పెద్ద ఎత్తున హాజరై చైతన్యం పొంది సభలను విజయవంతం చేయాలని కోరారు. డిటిఎఫ్ మూడు రోజుల మహా సభల్లో తొమ్మిది అంశాలపై జాతీయ స్థాయి వక్తలచే సమాజ పురోగతి దోహదపడే అంశాలు ఉంటాయని తెలిపారు. ఈ సభలకు హజరైతే జ్ఞాన సముపార్జనకు దోహదపడుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సమ్మయ్య, డిఎస్ఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏ. రిజరెడ్డితో పాటు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ గురుకుల పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులుగా ప్రభాకర్ ఎన్నిక

**జమ్మికుంట, ప్రభాత వార్త:**

తెలంగాణ గురుకుల పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షునిగా అంబాల ప్రభాకర్ (ప్రభు) ఎన్నికయ్యారు. తెలంగాణ గురుకుల పేరెంట్స్ అసోసియేషన్ (టి.జి.పి.ఏ) దిల్‌సుఖ్‌నగర్‌లోని రాష్ట్ర కార్యాలయంలో వ్యవస్థాపక అధ్యక్షులు మోత్కూరు యాదయ్య వ్యవస్థాపక సభ్యులు జాన్ కుమార్, వెంకటమ్మకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో తెలంగాణ గురుకుల పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులుగా జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామానికి చెందిన అంబాల ప్రభాకర్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అంబాల ప్రభాకర్ మాట్లాడుతూ తను 2016 నుండి గురుకుల పేరెంట్స్ అసోసియేషన్ ఏర్పడ్డ నుండి గత ఏడు సంవత్సరాలుగా ఎస్సి, ఎస్టీ, బిసి, మైనార్టీ, జనరల్ గురుకులాలలో, పాఠశాలలో చదువుకునే విద్యార్థిని, విద్యార్థులకు నాణ్యమైన విద్య, మౌళిక సదుపాయాలు కల్పించాలని ప్రతి సమస్యను ప్రభుత్వం, అధికారుల దృష్టికి తీసుకుపోతు అనేక సమస్యలను పరిష్కారం చేశామని అన్నారు. బాబా సాహెబ్ అంబేద్కర్ సూచించిన మార్గంలో ఆయన కోసం పే బ్యాక్ టు ద సొసైటి తన జాతిలో పుట్టి అభివృద్ధి చెందిన ప్రతివారు తన జాతి విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులకు రిజర్వేషన్ వల్ల వచ్చే ఫలాలను అందేలా చూస్తూ ముందుకు సాగుతున్నామని అన్నారు. కావున రాష్ట్రంలో ఉన్నటువంటి ఎస్సి, ఎస్టి, బిసి, మైనార్టీ,



జనరల్ గురుకులాల్లో చదివిస్తున్నటువంటి తల్లిదండ్రులు అందరూ కూడా తెలంగాణ గురుకుల పేరెంట్స్ అసోసియేషన్ టిజిపిఏ సంఘాలతో కలిసి రావాలని తమ పిల్లలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం అధికారుల దృష్టికి తీసుకువెళ్ళ పరిష్కారం అయ్యే విధంగా సంఘటితంగా పోరాటం చేయాలని విజ్ఞప్తి చేసారు.

## డీటీఎఫ్ రాష్ట్ర విద్యా మహాసభలను విజయవంతం చేయండి

**ప్రభాతవార్త, ఇల్లందకుంటః**

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇల్లందకుంటలో సోమవారం డీటీఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వినర్ పల్కల ఈశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర విద్యా మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డీటీఎఫ్ 5వ రాష్ట్ర విద్యా వైజ్ఞానిక (రజితోత్సవ) మహాసభలు అక్టోబర్ 15,16,17 తేదీలలో మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంగా జరుగనున్నాయని వాటిని విజయవంతం చేయడానికి అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు రాష్ట్ర విద్యా మహాసభలకు హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ విద్యా మహాసభలలో జాతీయ స్థాయిలో పేరొందిన రాష్ట్రంలో విద్యారంగం, సామాజిక ఆర్థిక రంగాలలో పేరెన్నికగన్న మేధావులు, నిపుణులు వక్తలుగా హాజరవుతున్నందున రాష్ట్ర విద్యా మహాసభలను విజయవంతం చేయడానికి ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరు కావలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో డీటీఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వినర్ పి.ఈశ్వర రెడ్డి, జిల్లా ఆడిట్ కమిటీ మెంబర్ ఎస్.సంపత్, ఇల్లంద కుంట మండల అధ్యక్షులు సిహెచ్ వేణు, ప్రధానోపా ధ్యాయులు జి.సాంబయ్య, జిల్లా కౌన్సిలర్లు సమ్మిరెడ్డి, వెంకట్రాజం, ఉపాధ్యా యులు సత్యనారాయణ, శంకర్, మారుతీ ప్రసాద్, నాగరాజు, మల్లయ్య, రాజు శ్రీదేవి, అఫ్జల్, అన్నపూర్ణ పాల్గొన్నారు.



# హుజూరాబాద్ వార్త



## కమలాపూర్ ఎంపిడివోగా బాధ్యతలు చేపట్టిన రామకృష్ణ

**కమలాపూర్, ప్రభాత వార్త:**



కమలాపూర్ మండల ప్రజా పరిషత్ ఎంపిడివో జి. పల్లవి బదిలీపై వెళ్ళగా వారి స్థానంలో కమలాపూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పూర్తి అదనపు బాధ్యతలు, మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా హసన్‌పర్తి మండల పరిషత్ అభివృద్ధి అధికారి రామకృష్ణ పదవి బాధ్యతలు స్వీకరించారు. మండల ప్రజా పరిషత్ సిబ్బంది పుష్పగుచ్చం అందించి స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డిచే ప్రారంభించబడిన శనిగరం గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవనం ప్రారంభోత్సవ కార్యక్రమంలో కూడా ఎంపిడివో రామకృష్ణ పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ బంధు పథకాలకు ఆశ పడకండి

**-నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు సజ్జత్**

**జమ్మికుంట, ప్రభాత వార్త:**



దళిత బంధు, గృహలక్ష్మి, డబుల్ బెడ్ రూం, మైనార్టీ బంధు, బిసి బంధు, ఎరుకల బంధు, నిరుద్యోగ భృతి కోసం ఆశపడేనా తెలంగాణ ప్రజలారా ఇకనైనా మేలుకో నీ బంధు కథ కంచికి చేరిందని ఎలక్షన్ నోటిఫికేషన్ వచ్చేసిందని సోమవారం హుజూరాబాద్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మహమ్మద్ సజ్జత్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇది అంతా కేసీఆర్ జిమ్మిక్కులని మీరు అందులో పావులుగా మారకండని, ప్రజలను అప్రమత్తం చేశారు. సోమవారం నుంచే ఎన్నికల కోడ్ అమలు అయిందని, ఎవరైనా ఈ బంధుల కోసం అధికార పార్టీ వాళ్ళకు మామూళ్ళు ఇచ్చి ఉంటే వెంటనే వసూలు చేసుకోండని సూచించారు. మన ప్రాంత భవిష్యత్ కోసం త్వరలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుందని, పేదలకు న్యాయం చేస్తుందని మీ భవిష్యత్తు కోసం మంచి నిర్ణయం తీసుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి పోడేటి బిక్షపతి, కాంగ్రెస్ ఎస్టీ సెల్ అధ్యక్షులు సూర్యం తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు కూరగాయాల విత్తనాల పంపిణీ

**మల్యాల, ప్రభాత వార్త:**



మల్యాల మండలం తాటిపల్లిలో 115 మంది రైతులకు సోమవారం ఫాతిమానగర్ ఆటో రేషన్ సొసైటి ఆధ్వర్యంలో 5 రకాల కూరగాయాల విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ సిస్టర్ ప్రీత మాట్లాడుతూ.... సేంద్రియ ఎరువులతోనే కూరగాయాలు పండిం చుకోవాలని అన్నారు. దాని వలన సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి చంద్ర దీపక్, ప్రాజెక్టు కో ఆర్డినేటర్ దీప్తి అరుణ, ఐకెపి సిసి రజిని, సంస్థ ప్రతినిధులు మర్రి మల్లేశం శ్రీనివాస్ రెడ్డి, రమేష్, రూప స్రవంతి మౌనిక పాల్గొన్నారు.

# ఎన్నికల షెడ్యూల్డ్ ప్రకటనతో ఉలిక్కి పడ్డ రాజకీయాలు

**- రామగుండంలో ఢీ అంటే ఢీ అంటున్న కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు**

**- ఇంకా తెరపైకి రాని మూడవ పార్టీ**

**- అప్రమత్తం అవుతున్న పోలీసు అధికారులు**

గోదావరిఖని, ప్రభాతవార్త.





కేంద్ర ఎన్నికల కమీషన్ ఎన్నికల నోటిఫికేషన్ ప్రకటించడంతో రాజకీయ పార్టీలు ఉలిక్కి పడ్డట్లయింది. ముఖ్యంగా రామగుండం అసెంబ్లీ నియోజక వర్గంలో ఇప్పటికే నువ్వా నేనా అని పోటా పోటీగా ప్రచారం చేస్తున్న కాంగ్రెస్, బిఆర్ఎస్‌పార్టీలలో మరింత అలజడి పెరిగింది. ఎప్పుడెప్పుడు అని ఎదురు చూస్తున్న ఎన్నికల నోటిఫికేషన్ కేంద్ర ఎన్నికల కమీషన్ సోమ వారం మధ్యాహ్నం ప్రకటించడంతో రాజకీయ వర్గాలలో ఉత్సాహం, ఆనందం, ఆసక్తి పెరిగిపోయినట్లు కనిపిస్తుంది. ఇప్పటికీ ఇప్పుడు నాయకులలో పట్టుదల పెరిగింది. ఈ సారి ఎట్టి పరిస్థితుల్లోనూ గెలిచి తీరాల్సిందేనని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, రామగుండం నియోజక వర్గ ఇన్‌ఛార్జి రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ శపథంతో ఉన్నారు. ఇక ప్రధాన ప్రత్యర్థి అయిన టిఆర్ఎస్-బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సిట్టింగ్ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ కూడా మరింత పట్టుదలతో ఉన్నారు. 2018లో జరిగిన ఎన్నికలలో మునుపెన్నడూ లేని విధంగా సుమారు 26వేల ఓట్ల మెజారిటీతో ఆల్ ఇండియా పార్వర్డ్ బ్లాక్ పార్టీ తరుపున సొంత ఇమేజ్‌తో విజయం సాధించిన కోరుకంటి చందర్ ఎమ్మెల్యే పదవీ బాధ్యతలు అంటే అర్థం చేసుకోవడానికే నాలుగేళ్ల కాలం పట్టిందని, ఈ సారి గెలిచి ఎమ్మెల్యే అంటే ఏమిటో చూపించాలన్న కసితో ఉన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ సారి గెలిచి తీరుతానని పక్కా ధీమాతో ఉన్నారు. ఎవ్వరి పట్టుదలతో వారు రాజకీయంగా ప్రజాస్వామ్య బద్ధంగా ప్రచారం చేసుకోవాలని, ఎలాంటి అవాంతరాలు ఏర్పడిన సహించేది లేదని రామగుండం పోలీస్ కమీషనర్ రెమా రాజేశ్వరీ తమ పోలీసు అధికారులకు సూచనలు, సలహాలు కూడా సమావేశం ఏర్పాటు చేసి చెప్పారు. పోలీసు వ్యవస్థ పటిష్టంగా ఎన్నికల నియమ, నిబంధనల ప్రకారం కొనసాగాలని ఆమె పోలీసు అధికారులను అప్రమత్తం చేశారు. అయితే ఇప్పటికే స్థానిక పోలీస్ స్టేషన్ అధికారులు, ఇన్‌స్పెక్టర్ తదితరులు నేరస్తుల జాబితా తయారు చేస్తూ వారిపై దృష్టిని కేంద్రీకరించినట్లు సమాచారం. ఏది ఏమైనా ఎన్నికలు సజావుగా ప్రశాంతంగా జరగాలని సంబంధిత అధికారులు ఇప్పటికే సంబంధిత అధికారులను, సిబ్బందిని అప్రమత్తం చేస్తున్నారు.

# పర్యాటక కేంద్రంగా రామగుండంను అభివృద్ధి చేస్తాం

**- ఎమ్మెల్యే కోరుకంటి చందర్**

గోదావరిఖని, ప్రభాతవార్త.

పర్యాటక కేంద్రంగా రామగుండం నియోజక వర్గంను అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. గోదావరిఖని గంగానగర్ వద్ద దాపు 25లక్షల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసిన ఈ బోట్‌ను ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణంతో గోదావరి నిండుకుండలా మారింది. దీంతో ఈ ప్రాంతాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు తాను కృషి చేస్తున్నానని తెలిపారు. అందులో భాగంగానే ఈ బోట్‌ను ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. ప్రతి రోజు సందర్శకులను ఈ బోట్ ద్వారా ఆనంద యాత్రతో విహార యాత్రగా



అనుభూతి పొందుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కౌశిక హరి, కార్పొరేటర్ దాతు శ్రీనివాస్ తదితరులున్నారు.

# అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి

**- ఎంపిపి బైరగోని లావణ్య**

చందుర్తి, ప్రభాతవార్త.

సబ్బండ వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, అన్ని వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్నామని చందుర్తి ఎంపిపి బైరగోని లావణ్య రమేష్ అన్నారు. చందుర్తి మండల పరిషత్ కార్యాలయంలో గృహలక్ష్మి లబి ్ధదారులకు, వికలాంగులకు, బిసి బంధు లబ్ధిదారులకు ప్రొసిడింగ్ పత్రాలను జడ్పిటిసి నాగం కుమార్‌తో కలిసి సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో పంపిణీ చేశారు. అలాగే గ్రామ పంచాయతీలకు స్పోర్ట్స్ కిట్లును అందజేశారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని అన్ని గ్రామ పంచాయతీలకు తెలంగాణ క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేసి, యువకులకు క్రికెట్ కిట్లు, వాలీబాల్ సామగ్రి, వ్యాయామ ఉప కరణాలు అందజేయడం జరిగిందని అన్నారు. చందుర్తి మండలంలోని పేదల కు గృహలక్ష్మి పథకం కింద ఇండ్లను మంజూరు చేయడం జరిగిందని అన్నారు. వికలాంగులకు ట్రైసైకిల్, తోపుడు బండ్లు, వాకింగ్ స్టిక్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ ఏనుగుల శ్రీనివాస్, సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాస రావు, ప్యాక్స్ చైర్మన్ తిప్పని శ్రీనివాస్, వైస్ ఎంపిపి మందాల అబ్రహం, ఎంపిటిసి మ్యాకల గణేష్, కో ఆప్షన్ బత్తుల కమలాకర్, ఎంపిడిఓ రవీందర్, సర్పంచ్‌లు కమలాకర్, లక్ష్మీనారాయణ,



కరుణాకర్, దుమ్మ ఆనంద్, నాయకులు బైరగోని రమేష్, దారం బాల్‌రెడ్డి, దేవస్వామి, శ్రీనివాస్ తదితరులున్నారు.

# విద్యా రత్న అవార్డుకు ఎంపికైన లక్ష్మణ్ కుమార్

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



స్థానిక శ్రీవాణి విద్యానికేతన్ పాఠశాల కరస్పాండెంట్ గూళ్ల లక్ష్మణ్ కుమార్ విద్యారత్న అవార్డుకు ఎంపికయ్యారు. ఈ మేరకు బహుజన సాహిత్య అకాడమీ నేషనల్ కమిటీ ఆఫ్ ఇండియా 2023 సంవత్స రానికి గాను విద్యా రత్న అవార్డుకు లక్ష్మణ్ కుమార్‌ను ఎంపిక చేసింది. సంస్థ చైర్మన్ నల్లా రాధాకృష్ణ చేతుల మీదుగా హైదరాబాద్‌లోని కార్యాలయంలో అవార్డు ఎంపిక ఆహ్వాన పత్రాన్ని ఈ సందర్భంగా ఆయన అందుకున్నారు. అక్టోబర్ 15న ఢిల్లీలో జరుగనున్న 4వ కాన్ఫరెన్స్‌లో దేశ వ్యాప్తంగా ఎంపికైన అవార్డులను ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. విద్యా రత్న అవార్డుకు ఎంపిక చేసినందుకు సంస్థ చైర్మన్ నల్లా రాధాకృష్ణ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులుఎంఎం గౌతం, రాష్ట్ర కార్యదర్శి కనుకుంట్ల విజయ్ కుమార్, అవార్డు సెలెక్షన్ కమిటీ సభ్యులు పానుగంటి రాజలింగం తదితరులున్నారు. విద్యా రత్న అవార్డుకు ఎంపికైన లక్ష్మణ్ కుమార్‌ను పాఠవాల హెచ్ఎం గూళ్ల మానస, ఉపాధ్యాయ బృందం, పోషకులు, బిజెపి జిల్లా అధ్యక్షులు ఆకుల శశి కుమార్‌లు అభినందించారు.

## పెద్దపల్లి వార్త



# హెడ్ కానిస్టేబుల్ సురేందర్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

**- రామగుండం సిపి రెమా రాజేశ్వరీ**

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న బొజ్జ సురేం దర్‌ను ఆదర్శంగా తీసుకోవా లని రామగుండం సిపి రెమా రాజేశ్వరీ అన్నారు. సోమ వారం ముత్తారం పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ సురేందర్ వారంటీ డ్యూటీలో సమర్ధవంతంగావిధులు నిర్వర్తించినందుకు గాను ఆయనకు ప్రశంసా పత్రాన్ని సిపి రెమా రాజేశ్వరీ అందజేసి, అభినందించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ పోలీసు అంటేనే ప్రజా సేవకులని, ప్రజలకు రక్షక బటులని, సురేందర ఆ డ్యూటీని సమర్ధవంతంగా నిర్వహించి, కోర్టు వారెంట్ల విషయంలో సమర్ధవంతంగా తన వృత్తి ధర్మాన్ని పాటించాడని కొనియాడారు. తాను చేసిన సేవలను గుర్తిస్తూ ప్రశంసా పత్రాన్ని అందజేసినట్లు సిపి రెమా రాజేశ్వరీకి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తనకు సహకరిస్తున్న, తనను ప్రోత్సహిస్తున్న పోలీసు అధికారులు మంథని సిఐ గడిగొప్పుల సతీష్, ముత్తారం ఎస్ఐ మధుసూదన్ రావు ఈ సందర్భంగాప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# రైతు సమితి జిల్లా అధ్యక్షుడిగా పాల

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



పెద్దపల్లి జిల్లా రైతు సమన్వయ సమితి సంఘం జిల్లా అధ్యక్షులు సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి గ్రామానికి చెందిన పాల రామారావును నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు అండగా ఉంటూ వారి సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ పరిష్కారాలకు కృషి చేస్తానని అన్నారు. తన ఎన్నికకు సహకరించిన ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డికి, ఇతర ప్రజాప్రతినిధులకు పాల రామారావు కృతజ్ఞతలు తెలిపారు. ఆయన నియామకం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

# సెంట్రల్ లైటింగ్ ప్రారంభం

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలం అడవీ శ్రీరాంపూర్ గ్రామంలో సిడిపి నిధుల ద్వారా



ఏర్పాటు చేసిన 4 సెంట్రల్ లైటింగ్‌లను సర్పంచ్ తుంగాని సమ్మయ్య యాదవ్, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు, మాజీ జడ్పిటిసి చొప్పరి సదానందం, మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీతో కలిసి ఆదివారం రాత్రి ప్రారంభించారు. రాత్రివేళ్లల్లో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఈ సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు కోసం నిధులు మంజూరు చేసి, ఏర్పాటు చేసినందుకు ఆయనకు గ్రామ ప్రజల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్య, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బియ్యాని శివకుమార్, మండల ఓబిసి సెల్ అధ్యక్షులు అల్లం కుమారస్వామి, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు గాదం శ్రీనివాస్ తదితరులున్నారు.

# నాలుగేళ్లుగా తాగునీటికి తండ్లాట..

**-మిషన్ భగీరథ నీళ్ల కోసం ఎదురుచూపులు**
**-ఫ్లోరైడ్ నీటితో ఆస్పత్రుల పాలు**
**-మామిడిపల్లిలో ఖాళీ బిందెలతో మహిళల ఆందోళన**

కోనరావుపేట,ప్రభాతవార్త



నాలుగేళ్లుగా బోరు బావి ఫ్లోరైడ్ నీళ్లు తాగి అనారోగ్య బారిన పడుతున్నాం. అదేవిధంగా ఇంట్లో ఉన్న బట్టలు, బిందెలు,వస్తువులన్నీ ఫ్లోరైడ్ దాటికి కరిగిపోతు న్నాయని, శరీరంలోని ఆవయవాలు, కీళ్ల అరిగిపోతు న్నాయని, మిషన్ భగీరథ నీళ్ల సరఫరా లేక అవస్థలు పడుతున్నామని గ్రామ పంచాయతీ ఎదుట ఖాళీ బిందెలతో ఆందోళన చేపట్టారు. సోమవాం కోనరావుపేట మండలం మామిడిపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట ఖాళీ బిందెలతో మహిళలు, యువకులు ఆందోళన చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్యాలయం దగ్గర ఉండే కాలనీ వాసులకు నాలుగేళ్లుగా మిషన్ భగీరథ నీళ్లు రాకపోవడంతో రెడ్డి సంఘం సమీపంలో పంచాయతీ వేసిన బోరు బావి నుంచి నీటిని వాడుకుంటున్నామన్నారు. బోరుబావి నీరు ఫ్లోరైడ్ కావడంతో ఎముకలు అరిగపోయి, కీళ్ల నొప్పులు తలెత్తున్నాయన్నారు. వైద్యం కోసం ఆస్పత్రులకు వెళ్లితే ఫ్లోరైడ్ వాటర్‌తోనే అనారోగ్యం బారిన పడుతున్నారని వైద్యులు సూచిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నిసార్లు అధికారులకు, పాలకవర్గానికి విన్నవించుకున్న పట్టించుకునే వారే కరువయ్యారని ఆందోళన వ్యక్తం చేశారు.తెలంగాణ రాకముందుకు తెలంగాణలో ఆడపడుచు ఒక్కరూ బిందెతో రోడ్డెక్క కుండా నీటి సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చినప్పటికి, అది కాస్త క్షేత్రస్థాయిలో కనిపించడం లేదని వారు వాపోయారు. ఇప్పటికైనా మా పరిస్థితి చూసి ఫ్లోరైడ్ బారిన పడకుండా, మిషన్ భగీరథ నీటిని సరఫరా చేసి,ఆదుకోవాలని కాలనీవాసులు కోరుతున్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన మహిళలు

చొప్పదండి ప్రభాతవార్త:

మండల పరిధిలోని ఆర్నకొండ గ్రామంలో 200లకు పైగా మహిళలు ఇతర పార్టీ కార్యకర్తలు మొదుంపల్లి క్రిష్ణ ఆద్వర్యంలోకాంగ్రెస్ పార్టీలో చేరారు. వారిని నియోజకవర్గ ఇంచార్జీ మేడిపల్లి సత్యం పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాబోవు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిచి ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని అన్ని వర్గాల సంక్షేమం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. పార్టీలోకి మహిళలు అధిక సంఖ్యలో స్వచ్ఛందంగా రావడం చూస్తుంటే ఈ భారాస ప్రభుత్వానికి నూకలు చెల్లినట్లేనని అర్ధమవుతుందన్నారు. రెండుసార్లు ఓడిపోయి నప్పటికి నియోజకవర్గంలోని సమస్య లపై నిత్యం పోరాటం చేస్తున్న తనకి ఒక్కసారి అవకాశం ఇవ్వాలని కోరారు. తనని ఎమ్మెల్యేగా గెలిపిస్తే చొప్పదండి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని పేద వర్గాల అభ్యున్నతికి కృషి చేయడంతో పాటు అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలను అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండలకాంగ్రెస్ అద్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అద్యక్షులు ముద్దం తిరుపతి, బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు దుబ్బాసి బుచ్చయ్య, కౌన్సిలర్లు కొట్టె అశోక్, పెరుమాండ్ల గంగయ్య, గ్రామశాఖ అద్యక్షులు ఎల్లాల అధిరెడ్డి, సోమిడి శ్రీనివాస్, గడమల్ల గంగారాం, ఎల్లాల సంతోష్ రెడ్డి, తిరుపతి రెడ్డి,



కోలపురి శ్రీకాంత్, బత్తిని తిరుపతి, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ సామాజిక సేవా స్ఫూర్తి అవార్డు అందుకున్న గజ్జెల అశోక్

రామడుగు ప్రభాతవార్త:

కరీంనగర్ జిల్లా ఫిలింభవన్ సద్భావన ఫోరం 5వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని వివిధ సేవా కార్యక్రమాలతో స్ఫూర్తిగా నిలుస్తున్న వారికి ఆత్మీయ సద్భావన స్ఫూర్తి ఆవార్డు పురస్కారాన్ని సోమవారం అందజేశారు. ఈ మేరకు కొద్ది సంవత్సరాలుగా పలు సామాజిక సేవా కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొంటున్న కొక్కెర కుంట గ్రామానికి చెందిన గజ్జెల అశోక్‌కు సద్భావన ఫోరం గౌరవ అద్యక్షులు దిండిగాల మహేష్, అద్యక్షులు కిరణ్‌కుమార్ చేతులమీదుగా అవార్డు అందించారు. ఈ సందర్భంగా గజ్జెల అశోక్ మాట్లాడుతూ రైసింగ్ సన్ యూత్ క్లబ్ ద్వారా గత 8 సంవత్సరాలుగా అనేక స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు, రక్తదానం గురించి అవగాహన కల్పించి రక్తాదానాన్ని ప్రోత్సహించడం పేద విద్యార్థులకు చదువుకోవడం కోసం అండగా నిలవడం వికలాంగులకు ఉపాధి కల్పించడంతో పాటు అనేకఅవగాహన కార్యక్రమాల ద్వారా స్వచ్ఛంద సేవ కార్యక్రమాలు నిర్వహించినందుకు



గుర్తించి ఆత్మీయ సద్భావన స్ఫూర్తి అవార్డు పురస్కారాన్ని అందించడం పట్ల గజ్జెల అశోక్ హర్షం వ్యక్తం చేశారు.

# బతుకమ్మ చీరల పంపిణి

రామడుగు ప్రభాతవార్త:



మండల పరిధిలోని మోతే, గోలిరామయ్యపల్లి గ్రామాల్లో బతుకమ్మ చీరల గృహలక్ష్మి లబ్ధిదారులకు ప్రొసిడింగ్స్ పత్రాలను ఎంపిపి కలిగేటి కవిత లక్ష్మణ్ సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ తెలంగాణ ఆడపడుచులకు బతుకమ్మకు చీరలను పంపిణి చేస్తున్నారని అదేవిధంగా ఇల్లు లేని నిరుపేదల కోసం గృహలక్ష్మి పథకం ద్వారా సొంతింటి కల నెరవేరుస్తున్నారని అన్నారు. రాబోయె ఎన్నికల్లో మరోసారి తెలంగాణ ప్రభుత్వానికి అధికారం దక్కేల ప్రజలు మద్దతు తెలుపాలన్నారు. ఈ కార్యక్రమంలో మోతే సర్పంచ్ అంబటి నారాయణ, కార్యదర్శి సంధ్యారాణి, గోలిరామయ్యపల్లి సీనియర్ నాయకులు అలిగి చైర్మెన్ ఉప్పుల అంజని ప్రసాద్, ఉపసర్పంచ్ నునుగొండ కనకయ్య, సింగిల్ విండో డైరెక్టర్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి, పంచాయితి కార్యదర్శి మధునయ్య, లబ్ధిదారులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత నేత్ర వైద్య శిభిరం

చొప్పదండి ప్రభాతవార్త:



లయన్స్ క్లబ్ ఆఫ్ చొప్పదండి ఆద్వర్యంలో చొప్ప దండి మండలంలోని కాట్నపల్లి గ్రామంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ రేకుర్తి కంటి ఆసుపత్రి చైర్మె న్ లయన్ కొండ వేణుమూర్తి, ఉపాధ్యాక్షులు లయన్ చిదుర సురేష్ సహాకారంతో ఉచిత నేత్ర వైద్య శిభిరం నిర్వహించారు. ఈ శిభిరంలో 50 మంది కంటి పరీక్షలు చేయించుకోగా కంటి ఆపరేషన్ నిర్ధారణ అయిన 15 మందిని రేకుర్తి కంటి ఆసుపత్రికి ఆపరేషన్ నిమిత్తం బస్‌లో తరలించారు. వారికి ఉచితంగా ఆపరేషన్ నిర్వహించి ఉచితంగా మందులు అందించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం చైర్మెన్ కాట్నపల్లి ఉపసర్పంచ్ లయన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, లయన్స్ క్లబ్ ఆఫ్ చొప్పదండి అద్యక్షులు మహేశుని మల్లేశం, కార్యదర్శి దూస రాము, కోశాదికారి రాజేష్ పవార్, ఎంపిటిసి సభ్యులు కట్టెకోల తార లక్ష్మణ్, మాజీ సర్పంచ్ గన్ను శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపిటిసి గ్యాజంగిరాములు, తదితరులు పాల్గొన్నారు.

## చొప్పదండి

# పూర్వ విద్యార్థులకు సన్మానం

చొప్పదండి ప్రభాతవార్త:



ఇటీవల ప్రకటించిన కానిస్టెబుల్, ఆర్మీ ఫలితాలలో శ్రీ చైతన్య పూర్వ విద్యార్థులు సత్తా చాటారు. చొప్పదండి లక్ష్మిపురంకు చెందిన నగునూరి మనితేజ ఆర్మీ విభాగంలో, జుంజురి లహరి, చిల్ల సునిల్, రవి కానిస్టెబుల్ విభాగంలో ఉద్యోగం సాధించారు. వీరిని కళాశాల యాజమాన్యం అమిరిశెట్టి రత్నాకర్ రెడ్డి, ప్రిన్సిపాల్ డైరెక్టర్‌గుండేటి వెంకటరమణ సన్మానించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కరస్పాండెంట్ రత్నాకర్‌రెడ్డి మాట్లాడుతూ భవిష్యత్తులో మరిన్ని లక్ష్యాలను ఏర్పాటు చేసుకుని ఉన్నత స్థాయిలో ఉండి తల్లిదండ్రులకు, చదువు నేర్పించిన ఉపాధ్యాయులకు మంచిపేరు తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆంజనేయులు, జగన్, చారి, స్వప్న, మౌనిక, లహరి, రేఖ, విద్యార్థులు పాల్గొన్నారు.

# మానసిక ఒత్తిడి నిర్మూలనపై అవగాహన సదస్సు

చొప్పదండి ప్రభాతవార్త:




చొప్పదండి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ బాద్యులు, తెలుగు ఉపన్యాసకురాలు కె. సబితారాణి ఆద్వర్యంలో సోమవారం గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ స్వచ్ఛమ్యాన్ అండ్ స్వచ్ఛతాన్ ప్రోగ్రామ్ చొప్పదండి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎ. శరత్‌బాబు అద్యక్షతన డా. పృద్వీదర్ రెడ్డి, ఎస్. రాజేశ్ విద్యార్థులతో మానసిక ఒత్తిడి నిర్మూలన గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. కళాశాలి ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఎగ్జామ్ హాల్‌లో మానసిక ఒత్తిడికి విద్యార్థులు గురికాకుడదని తన అమూల్యమైన సందేశాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపన్యాసకులు ఎ. శ్రీనివాస్, ఎ. ఐలయ్య, టి. భరణి, డి. మనోహరస్వామి, డి. రాజశేఖర్, జే. రాజేందర్ రెడ్డి, ఎల్. శ్రీనివాస్, కొండయ్య, రాజేశం, రాజమౌళి, తదితరులు పాల్గొన్నారు.

# గృహలక్ష్మి పథకం ఓ సొంతింటి కలకు సాకారం

చొప్పదండి ప్రభాతవార్త:




చొప్పదండి మున్సిపల్ పరిధిలోని 6వ వార్డులో సోమవారం మున్సిపల్ కౌన్సిల్ ఫోరం జిల్లా చైర్మెన్ ,స్థానిక ఆరవ వార్డు కౌన్సిలర్ వడ్లూరి గంగరాజు ఆద్వర్యంలోగృహలక్ష్మి పథకంలో భాగంగా లబ్ధిదారులకు ప్రొసిడింగ్ కాపీలనుఅందజేసి ముగ్గుపోసి భూమి పూజ నిర్వహించారు. అనంతరం వార్డులోని యువతకు స్పోర్ట్స్ కిట్ పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం కెసిఆర్ ప్రతిష్టాత్మకంగా రూపొందించి అమలు చేస్తున్న గృహలక్ష్మి పథకంతో సొంతింటి కలను సాకారం చేసుకోవచ్చని అన్నారు. యువతకు అన్ని క్రీడా రంగాల్లో రాణించాలని క్రీడల మానసిక ఉల్లాసానికి దేహదారుడ్యానికి దోహదపడుతాయని అన్నారు.




# రాజన్న ఆలయంలో ఈ నెల 15 నుంచి 9 రోజుల పాటు దేవీ నవరాత్రి ఉత్సవాలు - 22న తెప్పోత్సవం - 23న ఆయుధ పూజ

<u>వేములవాడ, ప్రభాతవార్త.</u>

దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో ఈ నెల 15 నుంచి 9 రోజుల పాటు శ్రీ దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించనున్నారు. ఈ నెల 23 వరకు నిర్వహించే ఉత్సవాలను ఎంతో వైభవంగా భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తారు. ఉత్సవాలకు ఆలయాన్ని పూలతో ప్రత్యేకంగా అలంకరిస్తారు. ఆలయంలో శ్రీ రాజరాజేశ్వరీ దేవీ అమ్మ వారు, ఆలయ ప్రాంగణంలో మహిషాసుర మర్దిని ఆలయం ఉండటంతో శ్రీ దేవీ శరణ్నవరాత్రులకు వేములవాడ రాజన్న ఆలయంలో ఎంతో ప్రాధాన్యత ఉంటుంది. నవరాత్రులలో ప్రతి రోజు ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తారు. భక్తులు అమ్మవారిని దర్శించుకొని పట్టువస్త్రాలు ఒడి బియ్యం సమర్పించుకునే ఆనవాయితీ ఆనాదిగా ఉంది. నేడు శైలపుత్రి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. ఆలయంలో సత్తి పుణ్యావచనం, రుత్విగ్వరణం, అఖండ దీపారాధన, శ్రీ రాజరాజేశ్వరీ మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, అర్చనలు, పార్వతీ దేవీకి తొమ్మిది మంది భక్తులు ప్రతి ఉదయం సాయంత్రం శ్రీ దుర్గ సూక్త ద్వారా మహాభిషేకాలు నిర్వహిస్తారు. 12 మంది బ్రహ్మోచారులతో గాయత్రి జములు, ఐదుగురు ఋత్వికులచే లలితా సహస్ర నామ స్తోత్ర సహిత ఉపచార పూజలు, సాయంత్రం పారాయణము, జపము, హావనములు, పురాన ప్రవచనములు



జరుగుతాయి. శ్రీ రాజరాజేశ్వరీ దేవీ అమ్మవారికి శ్రీ సూక్తం దుర్గా సూక్తం ద్వారా లలితా సహస్ర నామ అష్టోత్తర శత నామసహిత, చతుష్షష్ఠి ఉపచార, కన్యకా సువాసినీ పూజలుచేస్తారు. ప్రతి రోజూ పెద్ద సేవ, అనంతరం తీర్థ ప్రసాద వితరణ ఉంటుంది. అనుబంధ ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.

### ప్రతీ రోజూ ప్రత్యేక అలంకరణలు

ఆదివారం మొదటి రోజున శైలపుత్రి అలంకారం, 16వ తేదీన సోమవారం రోజున బ్రహ్మోచారిణి అలంకారం, 17వ తేదీ మూడవ రోజైన మంగళవారం చంద్రగంట అలంకారం, 18వ తేదీ బుధవారం నాల్గవ రోజున కుష్మాండ అలంకారం, 19వ తేదీ గురువారం 5వ రోజున స్కందయాత అలంకారం, 20 శుక్రవారం 6వ రోజున కాత్యాయని అలంకారం, 21వ తేదీ శనివారం ఏడవ రోజున కాళ రాత్రి అలంకారం, 22వ తేదీ ఆదివారం ఎనిమిదవ రోజున



బ్రాహ్మోచారిణి అలంకారం, 23వ తేదీ సోమవారం దసరా రోజున సిద్ధిదా శ్రీ మహాలక్ష్మి శ్రీ రాజరాజేశ్వరీ దేవీ అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి, గజావాహనంపై అంబారీ సేవ ఉంటుంది. 22వ తేదీన ఆలయ ధర్మ గుండంలో తెప్పోత్సవం నిర్వహిస్తారు. 23వ తేదీన దసరా రోజున ఆలయంలో ఆయుధ పూజ అనంతరం భక్తులకు అమ్మవారు దర్శనం ఇవ్వనున్నారు. మహాలక్ష్మి ఆలయం, జమ్మి చెట్టు వద్ద అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఆలయంలో నిత్య దేవీ భాగవతం, ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించి, రాత్రి తొమ్మిది గంటలకు నిషి పూజ అనంతరం ఏకాంత సేవ కార్యక్రమంతో నవరాత్రులు ముగుస్తాయి.

# కానిస్టేబుల్‌గా ఎంపికైన రాజేంధర్‌ను సన్మానించిన రేగుంట ఆల్ యూత్ అసోసియేషన్, స్పోర్ట్స్ క్లబ్

<u>మల్లాపూర్ - ప్రభాతవార్త :</u>




ఇటవల విడుదలైన పోలీస్ కానిస్టేబుల్ ఫలితాల్లో ఫైర్ కానిస్టేబుల్‌గా ఎంపికైన మొతే రాజేంధర్‌ను మండలంలోని రేగుంట ఆల్ యూత్ అసోసియేషన్, స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర యంలో సోమవారం ఘనంగా సన్మానించారు. ఎంతో కష్టపడి పోలీస్ ఉద్యోగం సాధించి యువతకు ఆధర్శంగా నిలవడం పట్ల రాజేంధర్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ క్లబ్ అధ్యక్షుడు గణవేని మల్లేష్‌యాదవ్, సభ్యులు గోపిడి నవీన్, నల ్ల వినోధ , సతీస్, మహిపాల్, శేఖర్, సాయిలు, వినయ్, రషీద్, రాజు, ప్రకాస్, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌లో చేరిన నమిలిగుండుపల్లి యువకులు

<u>వేములవాడ, ప్రభాతవార్త.</u>

వేములవాడ రూరల్ మండలం నమిలిగుండుపల్లి గ్రామానికి చెందిన సుమారు 50 మంది యువకులు బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనర్సింహ రావు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. గ్రామానికి చెందినన యువ నాయకుడు గుజ్జుల నితిన్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరిన వీరికి లక్ష్మీ నర్సింహ రావు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. రాష్ట్రం బంగారు తెలంగాణ కావడంలో యువకుల పాత్ర ఎంతో కీలకమని, రాబోయే ఎన్నికల్లో యువకులు కష్టపడి కారు గుర్తు గెలుపునకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు ఏశ తిరుపతి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్



గడ్డం హనుమాండ్లు, నాయకులు లక్ష్మణ్, పెండ్యాల శంకర్, మ్యాకల ప్రశాంత్ యాదవ్, కంకణాల హరీష్, కడారి మధు, దాసరి రాజు, నెల్లి ప్రశాంత్ తదితరులున్నారు.

# బతుకమ్మ చీరలు పంపిణీ

<u>గంభీరావుపేట, ప్రభాతవార్త:</u>

గంభీరావుపేట మండలం గజసింగవరం గ్రామంలో సోమవారం బతుకమ్మ చీరలు పంపీణీ చేశారు. పలువురు మహిళలకు బతుకమ్మ చీరలను అందచేశారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుతారి బాల్‌రాజు, ఉపసర్పంచ్ దేవారెడ్డిలతో పాటు మహిళ సంఘ సభ్యులు పాల్గొన్నారు. అదేవిధంగా పలు గ్రామాలలో బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. ఆయా గ్రామాలలో నిర్వహించిన కార్యక్రమాలలో మహిళ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతమైన జిల్లా స్థాయి యోగాసనా చాంపియన్షిప్ పోటీలు

**-అద్భుత ప్రతిభ కనపరిచిన శ్రీ వెంకటేశ్వర బాలికల జూనియర్ కళాశాల క్రీడాకారుణులు**

<u>కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:</u>

కరీంనగర్ జిల్లా స్థాయి యోగాసనా చాంఫియన్షిప్ పోటీలు కరీంనగర్ రీజనల్ క్రీడా పాఠశాలలో అక్టోబర్ 8వ తారీఖున జరిగాయి. ఈ యోగాసన పోటీలలో శ్రీ వెంకటేశ్వర బాలికల జూనియర్ కళాశాలకు చెందిన క్రీడాకారుణులు కంచి చందన ట్రెడిషనల్ యోగలో 16-18 సంవత్సరాల కేటగిరి ఈవెంట్‌లో పాల్గొని రెండో స్థానం, ఈర్ల రమ మూడో స్థానం, మీరా మైత్రి నాలుగో స్థానం, దాసరి అక్షయ ఐదవ స్థానం, 18-21 సంవత్సరాల కేటగిరి ట్రెడిషనల్ యోగాలో వాద్ గురి సోనాలి ఐదవ స్థానాలు కైవసం చేసుకొని అక్టోబర్ 18వ తేదీన కరీంనగర్ రీజినల్ క్రీడ పాఠశాలలో జరిగే రాష్ట్ర స్థాయి యోగాసన పోటీలకు ఎంపికయ్యారు. వీరిని కళాశాల చైర్మన్ ఊట్కూరి మహిపాల్, ప్రిన్సిపాల్ కాంతాల రామ్‌రెడ్డి, శ్రీ వెంకటేశ్వర జూనియర్ బాలుర కళాశాల ప్రిన్సిపాల్ వెంకట వరప్రసాద్, జాన్సన్ గ్లోబల్ పాఠశాల ప్రిన్సిపాల్ సింహాచలం హరికృష్ణ, కోర హై స్కూల్ ప్రిన్సిపాల్ వంగల సంతోష్‌రెడ్డి, యోగా టీచర్ కేసరి ఆలేఖ్య అభినందించారు.




# కేబుల్ బ్రిడ్జిపై షోల వల్ల ప్రాణాలు గాల్లో కలుస్తున్నాయి

**-నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**

<u>కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:</u>



బైపాస్ రోడ్డులో ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన జ్యోతి, సౌజన్య కుటుంబ సభ్యులను ప్రభుత్వ ఆసుపత్రి వద్ద నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి ఓదార్చి కుటుంబ సభ్యులను మంత్రి గంగుల కమలాకర్ ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.. వీకెండ్ మస్తీ పేరు మీద కేబుల్ బ్రిడ్జి మీద చేస్తున్న కార్యక్రమాల వల్ల వాహనాల రద్దీ పెరిగిందని, రోడ్డు వన్ వే చేయడం వల్ల తిరిగి వెళ్లాల్సి వస్తుందని, ఆందువల్ల ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ఆదివారం జరిగిన ప్రమాదంలో మరణించిన జ్యోతి, సౌజన్య మరణానికి మంత్రి గంగుల కమలాకర్ బాధ్యత వహించాలని నరేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. అర్ధరాత్రి వరకు కార్యక్రమాలు నిర్వహించడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు.

# ఉపాధీ హామీ కూలీల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి

**-బీకేఎంయు రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్**

<u>కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:</u>




ఉపాధి హామీ కూలీల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించి వారిని ఆదుకోవాలని బీకెఎంయు రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్ కోరారు. సోమవారం జిల్లా అదనపు కలెక్టర్ కె.లక్ష్మీ కిరణ్‌కి బికెఎంయు ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సృజన్ కుమార్ మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకంలో పని చేస్తున్న కూలీలకు సకాలంలో బిల్లులు రాకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపాధి హామీ పథకం బలోపేతం కోసం చర్యలు తీసుకోవాలని, జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ పని కల్పించడంలో పాటు 200 రోజులు పని దినాలు కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని సృజన్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బికెఎంయు జిల్లా నాయకులు ఎగుర్ల మల్లేశం, రాజేశం, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రీ ప్రైమరీ విద్యార్థులకు టేబుల్ మ్యానర్స్ ఆక్టివిటీ నిర్వహణ

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:



కోతిరాంపూర్‌లోని అచీవర్స్ ఆక్టివ్ పాఠశాలలో ప్రీ ప్రైమరీ విద్యార్థులకు పాఠ్యాంశంలో భాగంగా సోమవారం టేబుల్ మ్యానర్స్ గురించి ప్రయోగాత్మకంగా వివరించారు. ఇందులో భాగంగా విద్యార్థులు భోజనం చేసే సమయంలో పాటించవలసిన నియమాలు, పద్ధతులు, భోజనం చేసేముందు చేతులను శుభ్రంగా కడుక్కొని మొదలు భోజనం తినడం అయిపోయిన తర్వాత మన చుట్టూ ఉన్న వారు కూడా భోజనం చేసే వరకు ఎలాంటి పద్ధతులు అవలంబించాలో వివరించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ సిహెచ్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. విద్యార్థులకు భక్షణం చేసే సమయంలో తీసుకోవాల్సిన, అనుసరించాల్సిన పద్ధతులను వివరించడం కోసం ఈ ఆక్టివిటీని నిర్వహించడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సిహెచ్.పల్లవి, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది, అధిక సంఖ్యలో తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# బూజునూరు, సీతంపేట గ్రామాలలో ఉచిత వైద్య శిబిరం

ప్రభాతవార్త, ఇల్లందకుంట:




ఇల్లందకుంట మండల ప్రాథమిక ఆరోగ్యకేంద్ర పరిధిలోని బూజునూరు, సీతంపేట గ్రామాలలో మండల వైద్యాధికారి డాక్టర్ తులసీదాస్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీతంపేట గ్రామంలో 189 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులను అందజేశామని, 11 మంది జ్వర పీడితుల రక్తనమూనాలను సేకరించి పరీక్ష కొరకు ల్యాబ్‌కు పంపించడం జరిగిందన్నారు. అదేవిధంగా బూజునూరు గ్రామంలో 63 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి వారికి మందులను పంపిణీ చేశామని, 9 మంది జ్వర పీడితుల రక్తనమూనాలను సేకరించి పరీక్ష కొరకు ల్యాబ్‌కు పంపించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ తులసీదాస్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులపై గ్రామస్తులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మలేరియా, డెంగ్యూ, చికెన్‌గున్యా, ఫైలేరియా, మెదడువాపు మొదలగు సీజనల్ వ్యాధులపై, కీటక జనిత వ్యాధుల వ్యాప్తి, లక్షణాలు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి గ్రామస్తులకు అవగాహన కల్పించారు. అలాగే నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని, మురికి నీటి గుంటలలో కిరోసిన్, పాడయిన ఇంజన్ ఆయిల్‌ను పోసి దోమ లార్వాలను నివారించాలని అన్నారు. అంతేకాకుండా దోమ తెరలను వాడి దోమలు కుట్టకుండా జాగ్రత్త పడాలని సూచించారు. గ్రామస్తులు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను పాటించాలని అన్నారు. అనంతరం ఆకస్మికంగా తనిఖీకి వచ్చిన డిప్యూటీ డీఎమ్‌హెచ్‌వో డాక్టర్ చందూ సీతంపేటలో నిర్వహించిన వైద్య శిబిరాన్ని తనిఖీ చేసి వైద్యశిబిరానికి వచ్చిన మహిళలను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతీ మంగళవారం ఇల్లందకుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మహిళలు తమ ఆరోగ్య సమస్యల పట్ల పరీక్షలు చేయించుకోవాలని ఆరోగ్య మహిళా కార్యక్రమం పట్ల మహిళలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అఖిల్, డాక్టర్ కల్యాణ్, హెల్త్ ఎడ్యుకేటర్ ఏ.మోహన్‌రెడ్డి, సిహెచ్‌వోలు శ్యామల, సాజిద్, ఏఎన్ఎమ్‌లు రాజశ్రీ, రోజారాణి, హెల్త్ అసిస్టెంట్ రవీంద్రనాథ్, అజీజ్, సీతంపేట గ్రామ సర్పంచ్ మూడెత్తుల వెంకటస్వామి, కార్యదర్శి కృష్ణా, కారోబార్ లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# బిజెపిలో చేరికలు

ముత్తారం, ప్రభాతవార్త:

ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామ పంచాయతీ పరిధి సందరెల్లి గ్రామానికి చెందిన సుమారు 30 మంది మహిళలు ముత్తారం మండల అధ్యక్షులు పెయ్యాల కుమార్, మహిళా మోర్చ మండల అధ్యక్షురాలు కర్రే శ్రీవాణి ఆధ్వర్యంలో బిజెపి తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా వారికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చంద్రుపట్ల సునీల్ రెడ్డి బిజెపి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్ట సభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్ కల్పించి, వారి జీవితాల్లో వెలుగులు నింపిన ఘనత బిజెపి ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో అటు రాష్ట్రంలో, ఇటు మంథని నియోజక వర్గంలో బిజెపి గెలుపునకు కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని సునీల్ రెడ్డి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి పోతరవేణి క్రాంతి కుమార్, అసెంబ్లీ కన్వీనర్ మల్కా మోహన్ రావు, కో కన్వీనర్ నాంపల్లి రమేష్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కొండపాక సత్య ప్రకాష్, మండల ప్రధాన కార్యదర్శి అమ్ము శ్రీనివాస్, చొప్పరి సమ్మయ్య, ఉపాధ్యక్షులు ఈసంపల్లి శ్రీనివాస్, కార్యదర్శి మడిపోజు వెంకట రాజం, బుదారపు సంతోష్, నాయకులు కెక్కర్ల మహేష్, ఎర్ర నరేష్, సీనియర్ నాయకులు బోగోజు శ్రీనివాస్, కోరబోయిన మల్లికార్జున్ తదితరులున్నారు

# అంబేద్కర్ ట్రస్ట్ భవనానికి మేయర్, జిఎం భూమి పూజ

గోదావరిఖని, ప్రభాతవార్త:



గోదావరిఖనిలో తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ ట్రస్ట్ భవనానికి సోమవారం భూమి పూజ జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రామగుండం మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, సింగరేణి ఆర్జీ 1 జిఎం చింతల శ్రీనివాస్ హాజరై భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ప్రత్యేక చొరవ తీసుకొని గోదావరిఖని పట్టణంలో అంబేద్కర్ ట్రస్ట్ భవన నిర్మాణానికి 30లక్షల రూపాయలు మంజూరు చేసి నిర్మాణానికి సహకరిస్తున్నారని ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జిఎం చింతల శ్రీనివాస్ మాట్లాడుతూ అంబేద్కర్ ట్రస్ట్ భవన్ ఆధ్వర్యంలో సింగరేణి సంస్థ కేటాయించిన భూమిలో అంబేద్కర్ భవన నిర్మాణానికి సంస్థ పరంగా పూర్తి స్థాయిలో సహకరిస్తామని జిఎం హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎజిఎం లక్ష్మినారాయణ, తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ నాతరి రాయమల్లు, కో ఆర్డినేటర్‌మైన రాజేష్, జనరల్ సెక్రటరీ బొంకూరి మధు, ఎంఎంసి కమాన్‌పూర్ మండల చైర్మన్ దాసరి రాయలింగు, కార్పొరేటర్లు గాదం విజయానంద్, బాలరాజ్‌కుమార్, కలువల శిరీష సంజీవ్, దుబాసి లలిత మల్లేష్, టిబిజికెఎస్ కేంద్ర కమిటీ సభ్యులు వడ్డెపల్లి శంకర్, బిఆర్ఎస్ నాయకులు మంతెన సంపత్, తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ వైస్ చైర్మన్లు కొంకటి లక్ష్మణ్,శనిగరం రామస్వామి, మంతెన లింగయ్య, పోగుల రంగయ్య, గద్దల శశిభూషణ్, అడకపురం చంద్రమౌళి, బూడిద మహేందర్, యాసర్ల చిరంజీవి, దుబాసి బొందయ్య, చిత్తరి సదానందం తదితరులున్నారు.

# శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికేట్ల ప్రదానం


గోదావరిఖని, ప్రభాతవార్త:

ఎన్టీపీసీలో నూతనంగా ఏర్పాటు చేసిన గౌతమీ రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ కార్యాలయంలో ట్రస్ట్ నిర్వాహకురాలు సొమారపు లావణ్య అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో మగ్గం, టైలరింగ్‌లో శిక్షణ పొందిన వమిళలకు సర్టిఫికేట్లను సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళల ఉన్నతే ధ్యేయంగా ఈ ట్రస్ట్ 10 సంవత్సరాల నుంచి నడిపిస్తున్నామని తెలిపారు. ఇక ముందు కూడా ఇతర నూతన శిక్షణ తరగతులు ప్రారంభించి, మహిళల అభ్యున్నతికి తోడ్పడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ట్రైనర్, మహిళలు పాల్గొన్నారు.

# ధర్మపురి వార్త

# టిపిసిసి మీడియా కన్వీనర్‌గా కమలాకర్‌గౌడ్ నియామకం

మంథని - ప్రభాతవార్త



తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మీడియా కన్వీనర్‌గా మంథనికి చెందిన మేడగోని కమలాకర్ గౌడ్ ను నియమిస్తూ సోమవారం టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ బి. మహేశ్‌కుమార్‌గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు ఆయన గాంధీభవన్‌లో వర్కింగ్ ప్రసిడెంట్ చేతులమీదుగా నియామక ఉత్తర్వులను అందుకున్నారు. ఈ సందర్భంగా కమలాకర్‌గౌడ్ మాట్లాడుతూ తనకు టిపిసిసి మీడియా కన్వీనర్‌గా నియమించటానికి పూర్తిస్థాయిలో సహకరించి ఏఐసిసి కార్యదర్శి మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబుకు రాష్ట్ర నాయకత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# బిజెపి మహిళా మోర్చ ముత్తారం మండల అధ్యక్షురాలిగా కర్రే శ్రీవాణి

ముత్తారం, ప్రభాతవార్త:

బిజెపి మహిళా మోర్చ ముత్తారం మండల అధ్యక్షురాలిగా కర్రే శ్రీవాణిని బిజెపి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చంద్రుపట్ల సునీల్ రెడ్డి నియమించారు. ఈ మేరకు మంథనిలోని బిజెపి పార్టీ కార్యాలయంలో సోమవారం శ్రీవాణికి నియామకపు ఉత్తర్వులను అందజేశారు. తన నియమించినందుకు చంద్రుపట్ల సునీల్ రెడ్డికి, నియామకానికి సహకరించినందుకు ముత్తారం మండల అధ్యక్షులు పెయ్యాల కుమార్‌కు ఈ సందర్భంగా ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి పోతరవేణి క్రాంతి కుమార్, అసెంబ్లీ కన్వీనర్ మల్కా మోహన్ రావు, కో కన్వీనర్ నాంపల్లి రమేష్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కొండపాక సత్య ప్రకాష్, మండల ప్రధాన కార్యదర్శి అమ్ము శ్రీనివాస్, చొప్పరి సమ్మయ్య, ఉపాధ్యక్షులు ఈసంపల్లి శ్రీనివాస్, కార్యదర్శి మడిపోజు వెంకట రాజం, బుదారపు సంతోష్, నాయకులు కెక్కర్ల మహేష్, ఎర్ర నరేష్, సీనియర్ నాయకులు బోగోజు శ్రీనివాస్, కోరబోయిన మల్లికార్జున్ తదితరులున్నారు.

# డంపింగ్ యార్డ్ భరించలేకపోతున్నాం

మల్యాల, ప్రభాత వార్త:

మల్యాల మండలం నూకపల్లి - నర్సింగాపూర్ శివారులో జగిత్యాల మున్సిపల్ డంపింగ్ యార్డ్ వల్ల రాజారం గ్రామస్తులు అనేక ఇబ్బందుల పాలవుతున్నారు. డంపింగ్ యార్డ్‌లో వేసిన చెత్తను సాయంత్రం వేళ నిప్పంటించి తగలబెట్టడం వల్ల రాజారం తో పాటు నర్సింగాపూర్, నూకపల్లి డబుల్ బెడ్ రూమ్ ప్రాంతంలో కంపు వాసనతో పాటు దట్టమైన పొగలు వ్యాపించి ప్రజలు కల్లమంటల బారిన పడుతున్నారు. ఇటీవల దట్టమైన పొగ వ్యాపించడంతో ఫైర్ ఇంజన్ తో మంటలను ఆర్పించినట్లు తెలిసింది. డంపింగ్ యార్డ్ దుర్వాసన దట్టమైన పొగ వ్యాపించడం వల్ల లేనిపోని వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని, ఇండ్లలో ఆ వాసన భరించలేక పోతున్నామని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు డంపింగ్ యార్డ్ నిర్వహణపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# మహిళల జీవితాల్లో వెలుగులు నింపింది బిజెపి ప్రభుత్వం

### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సునీల్‌రెడ్డి

మంథని - ప్రభాతవార్త

దేశంలోని మహిళల జీవితాల్లో వెలుగులు నింపింది కేంద్రంలోని భారతీయ జనతాపార్టీ ప్రధాని మోదీ అని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చందుపట్ల సునీల్‌రెడ్డి అన్నారు. సోమవారం మంథని పట్టణంలోని బిజెపి కార్యాలయంలో నాగెపల్లి గ్రామం నుండి 50 మంది మహిళలు వివిధ పార్టీల నుండి బిజెపిలో చేరరగా వారికి సునీల్‌రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రదాని మోదీ మహిళాశక్తిని ప్రపంచానికి తెలిసేవిధంగా చట్టసభల్లో 33శాతం రిజర్వేషన్లు కల్పించి మహిళలకు సముచిత స్థానం కల్పించారన్నారు. మంథని నియోజకవర్గంలో అన్ని వర్గాల వారికి సంక్షేమ పథకాలు అందేవిధంగా బిజెపి కృషిచేస్తుందన్నారు. మంథని ప్రజలు మార్పుకోరుకుంటన్నారని అదేవిధంగా రాష్ట్రంలో బిజెపి అధికారలోకి రావాలని మహిళలలు కోరుకుంటున్నారని ఆయన అన్నారు. డ్వాక్రా



గ్రూపులు, గ్యాస్ సబ్సీడీ, ఉచిత రేషన్ వంటి కేంద్ర పథకాలతో మహిళలకు ఆర్థిక భరోసా కల్పించిన ఘనత బిజెపి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కొండపాక సత్య ప్రకాష్, పట్టణ అద్యక్షుడు బూడిద తిరుపతి, బిఎస్‌పి ఇంచార్జ్జి చిలువేరి సతీష్‌కుమార్, నాయకులు ఆరె ఓదెలు, సబ్బని సంతోష్,బోగోజు శ్రీనివాస్, కోరబోయిన మల్లికార్జుజన్ పటేల్, బోయిని నారాయణ, మహిళా అధ్యక్షురాలు బోసెల్లి మౌనిక, తోటపల్లి లక్ష్మణ్, గుమ్మడి నవీన్, ఎల్కు సదానందం తదితరులు పాల్గొన్నారు

# పునరావాస కేంద్రాల్లో పనులను పరిశీలించిన ఆర్జీ3 జిఎం

మంథని రూరల్ - ప్రభాతవార్త

మండలంలోని అక్కెపల్లి గ్రామంలోని సింగరేణి భూ నిర్వాసితుల కోసం బిట్టుపల్లి గ్రామ శివారులో జరుగుతున్న పునరావాస పనులను ఆర్జీ3 జిఎం సుదాకర్‌రావు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కపల్లి పునరావాస కేంద్రంలో జరుగుతున్న గ్రామపంచాయితీ కార్యాలయం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, కమ్యూనిటీ హాల్, వాటర్ ట్యాంకు మొదలైన పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పునరావాస కేంద్రంలో చేపట్టిన అబివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు అధికారి కె. రాజేందర్, ఏరియా సర్వే అధికారి



జైనుల్లాబద్దీన్, సివిల్ డిజిఎం పద్మరాజు, సీనియర్ ఎస్టేట్ అధికారి ఐలయ్య, సీనియర్ సెక్యూరిటీ అధికారి లక్ష్మినారాయణ, డిప్యూటీ మేనేజర్ కె. శ్రీనివాస్, సివిల్ ఇంజనీర్ సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ కమిటీ షాపింగ్‌కాంప్లెక్కు నిర్మాణానికి రూ.1.70లక్షలు మంజూరు

### ఏఎంసి చైర్మన్ ఎక్కటి అనంతరెడ్డి

మంథని - ప్రభాతవార్త

మంథని వ్యవసాయ మార్కెట్ కమిటీ షాపింగ్ కాంప్లెక్కు నిర్మాణానికి రూ.1.70లక్షలు నిధులు మంజూరైయ్యాని మార్కెట్ కమిటీ చైర్మన్ ఎక్కటి అనంతరెడ్డి తెలిపారు. సోమవారం మంథని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మార్కెట్ యార్డులో షాపింగ్ కాంప్లెక్కు నిర్మాణం కోసం వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి, ఆర్థికశాఖ మంత్రి హరీష్‌రావుకు జడ్పీ చైర్మన్ పుట్ట మదు ద్వార విజ్ఞప్తి చేయగా 16గదుల నిర్మాణానికి రూ.1.70లక్షలు నిధులు మంజూరు అయ్యాయని ఆయన తెలిపారు. నిధులు మంజూరు చేసిన రాష్ట్ర మంత్రులకు సహకరించిన జడ్పీ చైర్మన్ పుట్ట మధుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ



సమావేశంలో వైస్ చైర్మన్ వేల్పుల గట్టయ్య, డైరక్టర్లు గొబ్బూరి వంశీరాజ్, లంబు ప్రభాకర్‌రెడ్డి, ఉడుత లింగయ్య, బాబా, రాజేశ్వర్‌రావు, రాజయ్య, సమ్మయ్యనాయక్, బాపు, లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన వైద్యసేవలు అందించటమే ప్రభుత్వ లక్ష్యం

### ఎంపిపి రాచకొండ లక్ష్మి

కమాన్‌పూర్ - ప్రభాతవార్త

గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన వైద్యసేవలు అందించటానికి గ్రామాల్లో వైద్య సబ్‌సెంటర్లు ఏర్పాటు చేయటం జరుగుతుందని కమాన్‌పూర్ ఎంపిపి రాచకొండ లక్ష్మి రవి అన్నారు. సోమవారం కమాన్‌పూర్ మండలంలోని పేరపల్లి గ్రామంలో సర్పంచ్ తొగరి అన్నపూర్ణ అశోక్ తో కలిసి హెల్త్ సబ్ సెంటర్‌ను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణలో వైద్యసేవలు మెరుగైయ్యాయని గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలు అందించటానికి సిబ్బందిని ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. గ్రామాల్లో ఎఎన్‌ఎంలు ఆశావర్కర్లు తమ సేవలను ప్రజలకు అందిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్యకేంద్ర వైద్యాధికారి



ఆశోక్‌కుమార్, గ్రామ వైద్యాధికారి సంగీత, ఎఎన్‌ఎం బాలబారతి, ఆశవర్కర్లు ఎరుకల సునీత, దండె లావణ్య, మాచర్ల శారద, ఆకుల లత, చెన్నోజు రాజయ్య,పోలుదాసరి రవి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కాంగ్రెస్ కమిటీలో మంథని నాయకులకు చోటు

మంథని - ప్రభాతవార్త

పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన కార్యవర్గలో మంథని ప్రాంతానికి పెద్దపీట కల్పించారు. జిల్లా ఉపాధ్యక్షులుగా ఆరెంద మాజీ సర్పంచ్ సీనియర్ నాయకులు నూకల బానయ్య, వెంకటాపూర మాజీ ఎంపిటిసి కుడదుల వెంకన్న, జిల్లా కార్యదర్శిగా మంథని మండల మాజీ వైస్ ఎంపిపి ఊదరి శంకర్‌ను నియిస్తూ జిల్లా అద్యక్షుడు మక్కాన్ సింగ్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమకు జిల్లా స్థాయిలో పార్టీ పదవులు దక్కే విధంగా కృషిచేసి ఏఐసిసి కార్యదర్శి ఎమ్మెల్యే శ్రీధర్ బాబు, డిసిసి అద్యక్షుడు మకాన్ సింగ్‌కు వారు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ అభివృద్ధి కోసం శ్రీధర్‌బాబు గెలుపుకోసం తాము కృషిచేస్తామని వారు తెలిపారు.





మంథని వార్త



# శ్రీధర్‌బాబు గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషిచేయాలి

### ఐఎన్‌టియుసి జాతీయ కార్యదర్శి లింగయ్యయాదవ్

మంథని రూరల్ - ప్రభాతవార్త



మంథని నియోజకవర్గంలో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీధర్‌బాబు అత్యధిక మోజార్టీతో గెలిపించటానికి ప్రతి ఒక్కరు కృషిచేయాలని ఐఎస్‌టియుసి జాతీయ కార్యదర్శి సీనియర్ కాంగ్రెస్ నాయకుడు పేరవేన లింగయ్యయాదవ్ అన్నారు. సోమవారం మండలంలోని ఎక్లాస్‌పూర్‌లో కాంగ్రెస్ పార్టీ 6గ్యారెంటీ పథకాల గురించి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా 6గ్యారెంటీ పతకాల కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ విజయం సాధించి రాష్ట్రంలో అధికారంలోకి వస్తుందని అదేవిధంగా మంథని నుండి శ్రీధర్‌బాబు భారీ మోజార్టీతో విజయం సాధించి రాష్ట్ర ప్రభుత్వంలో కీలక భూమిక పోషిస్తాడని ఆయన అన్నారు. మంథని నుండి శ్రీధర్‌బాబును గెలిపించుకోవటానికి ప్రతి ఒక్కరు అంకిత బావంతో కృషిచేయాలన్నారు. ఎక్లాస్‌పూర్ గ్రామం కాంగ్రెస్ పార్టీకి కంచుకోటలాంటిందని ఈ గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీకి అధిత మోజార్టీని అందిస్తుందన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని పలువీధులతో పాటు ఎస్సీకాలనీలో వారు పాదయాత్ర చేసి గ్యారెంటీ పథకాల స్టిక్కర్లను అంటించారు. ఈ కార్యక్రమంలో డివిసన్ ఎస్సీసెల్ అద్యక్షుడు మంథని సత్యం, గ్రామశాఖ అద్యక్షుడు బొడ్డు శ్రీనివాస్, మంథని శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ పేరవేన రాజేష్,రాధారపు సతీష్, మంథని లింగయ్య, బూడిద లింగమ్మ తో పాటు పలువురు మహిళలు పాల్గొన్నారు.

# జిల్లా కాంగ్రెస్ కార్యదర్శిగా కోలా నర్సాగౌడ్

కమాన్‌పూర్ - ప్రభాతవార్త



పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శిగా కమాన్‌పూర్ మండలం రొంపికుంట గ్రామానికి చెందిన కోల నర్సాగౌడ్ నియమిస్తూ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. కోలా నర్సాగౌడ్ గతంలో యూత్ కాంగ్రెస్ అద్యక్షునిగా నియోజకవర్గ కార్యదర్శిగా పనిచేసి పార్టీలో మంచి గుర్తింపు తెచ్చుకున్న నర్సాగౌడ్ సేవలను గుర్తించి జిల్లా కాంగ్రెస్ కార్యదర్శిగా నియమించారు. తన నియామాకానికి సహాకరించిన ఏఐసిసి కార్యదర్శి శ్రీధర్‌బాబు, డిసిసి అద్యక్షుడు మక్కాన్ సింగ్. పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే విజయరమణారావు, మండల శాఖ అద్యక్షుడు వైనాల రాజు, యూత్ కాంగ్రెస్‌నాయకుడు జెమినిగౌడ్‌లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కాగా నర్సాగౌడ్‌కు పదవి రావటం పట్ల గ్రామ సర్పంచ్ కటకం రవిందర్, నాయకులు కుందారపు బాపు, కమ్మగోని మల్లయ్య, సోషల్‌మీడియా ఇంఛార్జ్ పెండ్యాయల రాజు, లల్లా తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

# ప్రజావాణి కార్యక్రమానికి 303 ఫిర్యాదులు

**-జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి**

కరీంనగర్ ప్రభాతవార్త:

జిల్లాలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 303 ఫిర్యాదులు వచ్చినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం ద్వారా వివిధ ప్రాంతాలకు చెందిన వారి నుండి 303 ఫిర్యాదులను స్వీకరించినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి పేర్కొన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి వివిధ దూర ప్రాంతాల నుండి వచ్చే వారికి ఇబ్బందులు కలుగకుండా చూడాలని అన్నారు. సమస్యల పరిష్కారం కొరుతూ వచ్చే అర్జీదారుల ద్వారా వారి సమస్యలను గురించి తెలుసుకుంటు, తగిన చర్యలు తీసుకోవాల్సి ఉందిగా సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణి



కార్యక్రమంలో మొత్తం 303 అర్జీలను స్వీకరించగా అందులో కరీంనగర్ మున్సిపల్ కార్యాలయానికి 43, కరీంనగర్ రూరల్ తహసిల్దార్ కార్యాలయానికి 19, తహసిల్దార్ కొత్తపల్లి కార్యాలయానికి 13, తహసిల్దార్ మానకొండూర్ కార్యాలయానికి 13, తహసిల్దార్ శంకరపట్నం కార్యాలయానికి 11 ఫిర్యాదులు రాగా మిగిలిన శాఖలన్నింటికి కలిపి 204 ఫిర్యాదులను స్వీకరించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ లక్ష్మీకిరణ్, డిఆర్ఓ పవన్‌కుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ

వేములవాడ, ప్రభాతవార్త.

ప్రముఖ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో సోమవారం భక్తుల రద్దీ నెలకొంది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి తరలి వచ్చిన భక్తులతో ఆలయ పరిసరాలు కిక్కిరిసిపోయాయి. భక్తులు పవిత్ర ధర్మ గుండంలో పుణ్య స్నానాలు ఆచరించి, తల నీలాలు నిలువెత్తు బంగారం, కోడె మొక్కులు చెల్లించుకొని క్యూలైన్ల ద్వారా స్వామివారిని దర్శించుకున్నారు. స్వామి వారి దర్శనానికి దాదాపు రెండు గంటల సమయం పట్టింది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.



## బిఆర్ఎస్‌పార్టీ నుంచి కాంగ్రెస్‌లో చేరికలు

**కండువాలు కప్పి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యే**

పెద్దపల్లి, ప్రభాతవార్త.

పెద్దపల్లి మండలం కాపులపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు మ్యాదరవేని మల్లేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారిలో తన్నీరు రాజేశం, గొరె గట్టయ్య, ఏళ్ల రాజేశం, చొప్పరి రమేష్, సార్ల శంకర్, బాలసాని సతీష్, మ్యాదరవేని లింగయ్య, గోపు రాయలింగు, తడవేని లచ్చయ్య, గెల్లు చంద్రశేఖర్, నలపు తిరుపతి, బోడ సతీష్, క్యాయితి ఓదెలు, బోడ నరేష్, అరెంగుల ప్రసాద్ చందవేని గట్టయ్య, సిగారపు కొమురయ్య, మ్యాదరవేని శ్రీనివాస్, అరారై గట్టయ్యతోపాటు పలువురు ఉన్నారు. ఈ సందర్భంగా వారు పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే, టిపిసిసి ఉపాధ్యక్షులు చింతకుంట విజయరమణా రావు సమక్షంలో కాంగ్రెస్ చేరగా, సోమవారం వారికి ఆయన కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని, రానున్న ఎన్నికల్లో రాష్ట్ర ంలో, పెద్దపల్లిలో కాంగ్రెస్ జెండా ఎగురవేయడం కోసం ప్రతి ఒక్క కార్యకర్త సైనికునిలా పని చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపిటిసి ఎడెల్లి శంకర్, అరె సంతోష్, నల్లపు తిరుపతి, ఎల్లంకి శంకర్, పిట్టల స్వామి, దేవసాని చొక్కయ్య, రాజేశం, సాయి తదితరులున్నారు.

# లక్ష్యంతో చదివితే విజయం సొంతం అవుతుంది




**- సహ ఆచార్య డాక్టర్ ఫణీంద్ర కుమార్**

పెద్దపల్లి, ప్రభాతవార్త.

లక్ష్యంతో చదివితే విజయం సొంతం అవుతుందని వరంగల్ కాకతీయ యూనివర్సిటీ సహ ఆచార్య డాక్టర్ ఫణీంద్ర కుమార్ అన్నారు. ట్రినిటి ఇంజనీరింగ్ కళాశాల పెద్దపల్లి సెమినార్ హాల్‌లో ఎంబిఎ మొదటి సంవత్సరం విద్యార్థులకు ఓరియంటేషన్ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వారి భవిష్యత్ గురించి వివరించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఫణీంద్ర కుమార్, డైరెక్టర్ డాక్టర్ అశోక్ కుమార్ మాట్లాడుతూ డిగ్రీ విద్యార్థులు, ఎంబిఎ మాస్టర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ వైపు అడుగేయడం శుభ సూచికమని, ట్రినిటి ఇంజనీరింగ్ కళాశాలను ఎంచుకోవడం ఒక తెలివైన నిర్ణయమని, తమ యొక్క కళాశాలలో వంద శాతం అడ్మిషన్స్ పూర్తి చేసు9కోవడం జరిగిందని, కళాశాల ద్వారా విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ అందించడం కోసం వ్యవస్థాపక చైర్మన్, ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి, పెద్దపల్లి ఎడ్యుకేషన్ ఇని స్టూట్యూషన్స్ స్థాపించి గత 40 సంవత్సరాలుగా మారుమూల ప్రాంతంలో చదువుతున్న విద్యార్థులకు సేవల ఒదిస్తూ ఎందరో మంది విద్యార్థుల జీవితాలను స్థిరపడే విధంగా చేస్తున్నారని అన్నారు. తమ కళాశాలపై నమ్మకం ఉంచి కళాశాలలో సీట్ పొందిన విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు అభినందులు తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ మణిగణేషన్, ఎవోసురేష్, మెనేజ్మెంట్ రిప్రజెంటేటివ్ రాజిరెడ్డి, విభాగాధిపతులు డాక్టర్ ఆరిఫ్, డాక్టర్ కౌశల్య, రాంమోహన్, అధ్యాపకులు రమేష్, శ్రీలత, సాయి, శ్రావణి విద్యార్థులు

## కక్ష సాధింపులతోనే సబ్ రిజిస్టర్‌పై తప్పుడు ఫిర్యాదు చేయించి డాక్యుమెంట్ రైటర్ కిష్టయ్య

పెద్దపల్లి, ప్రభాతవార్త



కక్ష సాధింపులతోనే సబ్ రిజిస్టర్‌పై డాక్యుమెంట్ రైటర్ కిష్టయ్య తప్పుడు ఫిర్యాదు చేయించారని సతీష్ మానస దంపతులు తెలిపారు. సోమవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని పెద్దపల్లి సబ్‌రిజిస్టర్ కార్యాలయంలో మీడియా ముందు వారు మాట్లాడారు. సబ్ రిజిస్టర్ సురేష్ బాబుపై కక్ష సాధింపుతోనే పెద్దపల్లి సబ్‌రిజిస్టర్‌పై సుల్తానాబాద్ మండలం కొలనూర్ గ్రామానికి చెందిన మడుపు సతీష్ మానస దంపతులు అవసర నిమిత్తం మ్యారేజ్ సర్టిఫికేట్ కోసం 29.9.2023న పెద్దపల్లి సబ్ రిజిస్ట్రార్‌కుకు రాగా, అంతలోకిష్టయ్య మానస దంపతులకు తారస పడగా, దేని కోసం వచ్చారని, వారిని అడుగగా అంతలో మాకు మ్యారెజ్‌సర్టిఫికే అవసరం ఉందని వారికి చెప్పగా, అప్పుడు కిష్టయ్య అనే డాక్యుమెంట్ రైటర్ వ్యక్తి మీకు సర్టిఫికేట్ ఇప్పిస్తానని, వారి వద్ద నుంచి 1500 రూపాయలు తీసుకొని తాను చెప్పినట్లు మీరు ఒక పని చేస్తే తొందరగా మ్యారేజ్ సర్టిఫికేట్ ఇస్తానని నమ్మబలికి వారితో కరీంనగర్ జిల్లా రిజిస్టర్ వద్దకు తీసుకెళ్లి వారితో పెద్దపల్లి సబ్ రిజిస్టర్ డబ్బులు తీసుకుంటున్నాడని తప్పుడు ఫిర్యాదు చేయించాడని తెలిపారు. అనంతరం కిష్టయ్య తమ వద్ద నుంచి తీసుకున్న డబ్బులు మీడియా ముందు 1500 రూపాయలు ఇచ్చినట్లు పేర్కొన్నారు. అనంతరం సబ్ రిజిస్టర్ సురేష్ బాబు మానస దంపతులకు మ్యారేజ్ సర్టిఫికేట్ అందజేశారు. గతంలో మ్యారేజ్ సర్టిఫికేట్ పొందిన కొంత మంది ఈ విషయం తెలుసుకొని, సబ్ రిజిస్టర్‌కు మద్దతుగా మాట్లాడారు. అలాంటి తప్పుడు పని చేసే వ్యక్తి సబ్ రిజిస్టర్ సురేష్ కాదని వారు ఆయన మద్దతు తెలిపారు.

## ఎన్నికల కోడ్‌ను పాటించాలి

**- తహశీల్దార్ శ్రీనివాస్**

చందుర్తి, ప్రభాతవార్త.



రాజకీయ పార్టీల వారు తప్పకుండా ఎన్నికల కోడ్ పాటించాలని చందుర్తి తహశీల్దార్ శ్రీనివాస్ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఎన్నికల కమీషన్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసిన నేపథ్యంలో రాజకీయ పార్టీల వారు తప్పకుండా కోడ్ పాటించాలని అన్నారు. ఎన్నికల కోడ్ నియమావళిపై మంగళవారం చందుర్తిలో పంచాయతీ కార్యదర్శులు, పోలీస్ సిబ్బంది, రెవెన్యూ సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఎన్నికల కోడ్ నేపథ్యంలో పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు ఎలాంటి అభివృద్ధికార్యక్రమాలకు భూమి పూజ, ఇతర కార్యక్రమాలను నిర్వహించరాదని అన్నారు.

## రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు గాయత్రి జూనియర్ కళాశాల విద్యార్థులు

పెద్దపల్లి, ప్రభాతవార్త.



గత వారం జగిత్యాల జిల్లా కొడిమ్యాల్‌లో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జిఎఫ్) ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి జూనియర్ కళాశాల విద్యార్థులు కె.జయంత్, టి.ఋషి ప్రీతమ్‌లు ఖోఖో విభాగంలో చక్కని ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా ఇంటర్ విద్యాధికారి కల్పన విద్యార్థులను ప్రశంసించారు. అనంతరం వారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని, అక్టోబర్ 13 నుంచి 15వ తేదీలల వనపర్తిలో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీల్లో విజయం సాధించి, పెద్దపల్లి జిల్లాకు, గాయత్రి జూనియర్ కళాశాలకు మంచి పేరు తీసుకు రావాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బండారి సురేష్, విద్యార్థులు పాల్గొన్నారు.